Licensed to post without Prepayment No. J/Nellore/003/15-17 R.N.I.No.25359/74 - PLG/NL/9-10/03
నెల్లూరు, 02.10.2015, శుక్రవారం
సంపుటి : 35 సంచిక : 18
పేజీలు : 20, వెల : ₹ 5


Dr. A.Swaroop Kumar Reddy, M.D.S.,
Professor - Department of Conservative Dentistry
Specialist - Cosmetic, Lasers & Implant Dentistry
ISO 9001-2008
CARE
SUPER SPECIALITY
DENTAL HOSPITAL
16-1/72, Pogathota, Nellore -524 001, (A.P.)
Ph: 0861-2303300, 6555555
Reimbursement Facility For State Government, APSPDCL & SHAR Employees

# లాయర్

వ్యవస్థాపకులు : తుంగా రాజగోపాలరెడ్డి సంగ్రాహకులు : తుంగా శివప్రభాత్‌రెడ్డి
www.lawyerteluguweekly.com



# జగన్ రా(మో)జీ భేటి....!

## అవును.. వాళ్ళిద్దరూ కలుసుకున్నారు..!

- త్వరలో టివి9 రవిప్రకాష్‌ని... ఆ తర్వాత పవన్‌ని??

*జగన్ రామోజీ ఎందుకు కలిశారు...? "జగన్‌కి రాజకీయ పరిపక్వత కలిగిందా..."?? లేక "చంద్రబాబు తప్పుల వల్ల జనంలో జగన్‌కి పెరుగుతున్న క్రేజ్ చూసి జగన్‌పై రామోజీ మనసుపడ్డాడా.."?? లేక "బీజేపీ డైరక్షన్‌లో కె.సి.ఆర్, రామోజీ, జగన్ ఒక్కటై చంద్రబాబుకి స్పాట్ పెట్టనున్నారా.."?? ఇది ప్రస్తుతం రాజకీయ మేధావులు చర్చించుకుంటున్న హాట్‌టాపిక్. పై మూడింటిలో మూడవదే నిజమంటున్నాయి సీనియర్ రాజకీయ తలలు.*

జగన్ సాక్షి పత్రిక పెట్టినప్పటి నుండీ రామోజీ గుడ్డలు విప్పుతూనే వున్నాడు. ఒక్క కార్టూన్‌లో కూడా ఆయనను పూర్తి బట్టలతో ప్రచురించలేదు. మీడియా పరంగా రామోజీరావు తమకు బద్ధ శత్రువన్నట్లుగా తమ పార్టీ వర్గాలకు కూడా సంకేతాలు పంపాడు. అయితే ఇప్పుడు అదే జగన్ స్వయంగా రామోజీ ఫిలింసిటీలోని ఆయన ఇంటికి వెళ్లి రామోజీని కలిసి దాదాపు రెండు గంటలు మాట్లాడాడని తెలుస్తోంది... దీని వెనుక ఏదో అతిపెద్ద రాజకీయ కారణమే వుందన్నది తలపండిన రాజకీయ వాదుల వాదన. తెలంగాణ రాష్ట్రం ఏర్పడకముందు రామోజీ ఫిలింసిటీని నాగళ్ళు పెట్టి దున్నిస్తానని చెప్పిన కె.సి.ఆర్ కూడా తాను ముఖ్యమంత్రి అయ్యాక

(మిగతా 19వ పేజీలో)



## పిఎస్ఎల్‌వి-సి30 సక్సెస్
# తప్పని గురి

(వార్త 9వ పేజీలో)



## అపర త్యాగయ్య...
# మన సాంబయ్య


- 3న విగ్రహావిష్కరణ

వార్త 10, 11పేజీల్లో

శుభాభినందనలు

అపరత్యాగయ్యగా అపారకీర్తి గడించిన
శ్రీపతి పండితారాధ్యుల సాంబమూర్తి గారి విగ్రహాన్ని
నెల్లూరులో నెలకొల్పి వారి ఖ్యాతిని, వారి కీర్తిని
చారిత్రాత్మకం, చిరస్మరణీయం చేసి చరితార్థుడైన
వారి తనయుడు, గానగంధర్వుడు
యస్.పి.బాలసుబ్రహ్మణ్యం గారికి
వారి కుటుంబసభ్యులకు
శుభాభినందనలు.







కె.వి.రత్నం
ఫౌండర్ ఛైర్మెన్

శీలేన శోభతే విద్య
రత్నం విద్యాసంస్థలు
నెల్లూరు - చిత్తూరు జిల్లాలు

# మెట్టకు ఊపిరొచ్చింది!

జిల్లాలో ఒకవైపు ఎండలు మిడిమేలంగా కాస్తూనే వున్నా, మరోవైపు నేనున్నానంటూ చిరుజల్లుల వాన కూడా వచ్చి ప్రజలకు ఊరటనిస్తోంది. గత కొన్ని రోజులుగా జిల్లా వ్యాప్తంగా అప్పుడప్పుడూ కురుస్తున్న వానజల్లులు రైతాంగానికి సంతోషం కలిగిస్తున్నాయి. ఇటీవలి కాలంలో వాన చుక్క లేకపోవడంతో, ముఖ్యంగా మెట్ట ప్రాంతాలు, గ్రామీణ ప్రాంతాల్లోని రైతులు ఎంతో విలపిస్తున్నారు. పచ్చిమేత కూడా దొరక్క, పశుగ్రాసం లేక పశువులు, మూగజీవాలు అవస్తలు పడుతుంటే చూసి బాధపడుతున్న రైతుల మొరాలకించాడు కాబోలు వరుణుడు.. ఎట్టకేలకు కరుణించి కాలువలు దొరువుల్లో నీటికి ఇబ్బంది లేకుండా ఒకమోస్తరు వాననే కురిపిస్తున్నాడు. దీంతో, గత కొద్ది రోజులపాటు జిల్లా వ్యాప్తంగా 20.3 మిల్లీ మీటర్ల వర్షపాతం నమోదైంది. అత్యధికంగా కోవూరు మండలంలో 91.2 మిల్లీ మీటర్ల వర్షం కురిస్తే, చిల్లకూరు మండలంలో అత్యల్పంగా 0.4 మి.మీ వర్షపాతం నమోదైంది. ఉదయగిరి, ఉదయగిరి రూరల్ ప్రాంతాల్లో వాన భీభత్సం సృష్టించింది. ఈదురుగాలులు, పిడుగులతో ప్రజలను భీతావహుల్ని చేసింది. నెల్లూరు నగరంలో సాయంత్రం వేళల్లో, రాత్రి వేళల్లో ఒక్కసారిగా వాతావరణ మంతా చల్లబడి, ఉరుములు మెరుపులతో జోరువాన కురిసింది. శనివారం రాత్రి దాదాపు గంటకు పైగానే కురిసిన కుండపోత వానతో నేల చల్లబడింది. మళ్ళీ ఉదయాని కల్లా ఎండలు మామూలే. ఏదేమైనా, అప్పుడప్పుడూ కురుస్తున్న ఈ జల్లులు, వర్షాకాలానికి అంకురార్పణ చేసినట్లున్నాయి. మంచిదే. దీన్నిబట్టి చూస్తే నవంబరు, డిసెంబరు నెలల్లో కూడా వర్షాలు బాగానే కురవవచ్చని వూహించవచ్చు. జిల్లాలో సహజంగా నవంబర్, డిసెంబర్ నెలల్లో మంచి వర్షాలే కురుస్తుంటాయి. అందువల్ల ముఖ్యంగా ఈ రెండు నెలలు బాగా అప్రమత్తంగా వుండాల్సిన సమయం. ప్రకృతి ఎప్పుడు అనుగ్రహిస్తుందో.. ఎప్పుడు ఆగ్రహిస్తుందో ఎలా చెప్పగలం?.. ఒక్కోసారి ఈ వానలే ఉన్నట్లుండి మరీ అధికమైపోయి, కొద్ది గంటల్లోనే ఏ వరదగానో.. తుఫాన్‌గానో మారి పోయే అవకాశాలు కూడా లేకపోలేదు. జిల్లాలో గత అనుభవాల రీత్యా ఈ రెండు నెలలు జాగ్రత్తగా వుండడం అవసరం. ఒకప్పట్లో నెల్లూరుజిల్లాను గజగజ వణికించి, మృత్యుఘంటికలు మోగించిన 'పెద్ద గాలివాన' ఒక ప్రభంజనంగా వచ్చి విలయతాండవం చేసింది కూడా నవంబరులోనే. ఆ తర్వాతకాలంలోనూ పలు సార్లు వానలు పెను బీభత్సం సృష్టించింది కూడా ఎక్కువగా ఈ రెండు నెలల్లోనే. ప్రకృతి ఉపద్రవాలు ఎప్పుడు ఎలా విరుచుకుపడతాయో చెప్పలేం కదా!.. ఏదేమైనా, ఇప్పటినుంచి ముందుజాగ్రత్తగా వుండడం ఎంతైనా శ్రేయస్కరం.




# బకాయిల వసూలుతోనే బ్యాంకు వృద్ధి




\- మెట్టుకూరు

తీసుకున్న ఋణాలకు సంబంధించి బకాయిలు సక్రమంగా కడితే కొత్త ఋణాలు పెరుగుతాయని, ఎక్కువ మంది రైతులకు ప్రయోజనం కల్పించడానికి అవకాశ ముంటుందని జిల్లా కేంద్ర సహకార బ్యాంకు ఛైర్మెన్ మెట్టుకూరు ధనుంజయరెడ్డి పేర్కొన్నారు. సెప్టెంబర్ 21న బ్యాంకు కార్యాలయంలో బ్యాంకు పాలకవర్గ సమావేశం జరిగింది. ఈ సమావేశంలో తీసుకున్న నిర్ణయాలను ఛైర్మెన్ మెట్టుకూరు విలేకరుల సమావేశంలో వెల్లడించారు. బ్యాంకుకు 300కోట్ల బకాయిలున్నాయని, వీటి వసూలుకు చట్టపరమైన చర్యలు తీసుకుంటున్నట్లు చెప్పారు. రైతులు సకాలంలో బకాయిలు చెల్లించి బ్యాంకు అభివృద్ధికి సహకరించాలని ఆయన కోరారు. బ్యాంకు పెట్టాక ఇంతవరకు నష్టాలు తప్ప లాభాలు లేవని, ఈ ఏడాది బ్యాంకు తొలిసారిగా 25.43లక్షలు లాభాలలో వుందన్నారు. నాబార్డ్ సహకారంతో అందజేస్తున్న వ్యవసాయేతర ఋణాలకు మంచి స్పందన వుందని, ఇప్పటిదాకా 25కోట్ల ఋణాలు అందజేయగా మరో 80కోట్ల ఋణాలకు దరఖాస్తులు వచ్చాయని చెప్పారు. వీటిని కూడా పరిశీలించి 20రోజుల్లోపు అర్హులకు ఋణాలు ఇవ్వాలని ఆదేశించామన్నారు. నాయుడుపేట, వింజమూరు, దువ్వూరు సొసైటీలకు కార్యాలయాలు, గోదాముల నిర్మాణానికి నిధులు మంజూరు చేసామన్నారు. ఎరువుల అమ్మకాల కోసం 14సొసైటీల తరపున రాష్ట్ర మార్క్ ఫెడ్‌కు గ్యారంటీ ఇవ్వడం జరిగిందన్నారు. బ్యాంకు డిపాజిట్లను 142కోట్ల నుండి 200కోట్లకు పెంచాలని తీర్మానించామని ఆయన వెల్లడించారు. ఈ సమావేశంలో బ్యాంకు సిఇఓ రమణారెడ్డి, ఉషారాణి, సరిత, రాజేశ్వరరావు, సుధాభారతి, బ్యాంకు వైస్‌ఛైర్మెన్ నల్లపరెడ్డి జగన్మోహన్‌రెడ్డి పాల్గొన్నారు.

సింహపురి సమాచారం

# అగ్రవర్ణ పేదలకూ రిజర్వేషన్లు

అగ్రవర్ణ పేదలకు కూడా రిజర్వేషన్లు కల్పించాలని అగ్రవర్ణాల సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షులు దువ్వూరు విజయశేఖర్‌రెడ్డి ఒక ప్రకటనలో డిమాండ్ చేశారు. రాజస్థాన్ ప్రభుత్వం అగ్రవర్ణ పేదలకు 14శాతం రిజర్వేషన్లు కల్పించి సరైన నిర్ణయం తీసుకుందని, దీనిని బీజేపీ స్వాగతిస్తే, కాంగ్రెస్ వ్యతిరేకించడం శోచనీయమన్నారు. ఆంధ్రప్రదేశ్ జనాభాలో మూడొంతులు అగ్రవర్ణాల వారున్నారని, వారిలో పేదవారికి రిజర్వేషన్లు అమలు చేయాలన్నారు. ప్రస్తుతం అమలు చేస్తున్న రిజర్వేషన్లలలో కూడా క్రిమిలేయర్ పద్ధతిని అనుసరించాలని ఆయన సూచించారు.



# త్యాగరాజ భిక్షువు, మా కుల గురువు ఆ మహనీయుడు






ఆయన మాట మాకు వేదం, ఆయన చల్లని చూపు మాకు ఆశీర్వాదం.

మా గాండ్ల తెలికుల సంఘానికి శ్రీపతి పండితారాధ్యుల వారు పీఠాధిపతులైతే

శ్రీ సాంబమూర్తి గారు మాకందరికీ పూజ్యసమానులు. వారి విగ్రహాన్ని నెల్లూరులో ఏర్పాటు చేస్తున్న వారి కుమారుడు

గాన గంధర్వుడు శ్రీపతి పండితారాధ్యుల బాలసుబ్రహ్మణ్యం గారికి, ఈ విగ్రహ ఏర్పాటులో చేయీ చేయీ కలిపి సహకరించిన

మా ఆత్మీయాభిమానులకీ పేరు పేరునా మా కృతజ్ఞతాభివందనాలు... ఆశీర్వాభినందనలు.



గ్రోసు గోపాలయ్య - శ్రీమతి శాంతమ్మ కుటుంబం

వ్యవస్థాపకులు, మురళీకృష్ణ 70 సంస్థలు, అధ్యక్షులు - శ్రీపతి పండితారాధ్యుల సాంబమూర్తి గారి విగ్రహ ప్రతిష్ఠాపన కమిటి

## 'ప్రభా'తం

# సాంకేతిక భారతం

**ప్రధాని నరేంద్రమోడీ అమెరికా పర్యటన దిగ్విజయవ్వెంది. అమెరికా అధ్యక్షుడు బరాక్ ఒబామాతోనూ మోడీ సమావేశమయ్యారు. తొలుత, సిలికాన్ వ్యాలీలో ఐటి దిగ్గజాలతో సమావేశాలు జరిపిన అనంతరం మోడీ న్యూయార్క్ చేరుకున్నారు. అక్కడ బ్రిటన్, ఫ్రాన్స్ అధ్యక్షులతోనూ చర్చలు జరిపారు. భద్రతామండలిలో భారత్‌కు సముచిత స్థానం కోసం ఆయా దేశాధినేతల నుంచి సూచన ప్రాయమైన హామీని సాధించారు. సాంకేతిక రంగం అభివృద్ధితో పాటు అన్ని రంగాల్లో భారత్ అభ్యున్నతికి అనువైన బాటలు వేస్తూ, ప్రపంచదేశాల్లో భారత్ ప్రతిష్టను ఇనుమడింపజేస్తున్నారు.**



చిత్తశుద్ధి.. అంకితభావంతో పాటు అందుకు తగ్గ అవగాహన, ఓర్పు-నేర్పు, ప్రతిభాపాటవాలు కూడా వుంటే సాధించలేనిదేమీ వుండదన్న మాట అక్షరాల ప్రధాని మోడీ విషయంలో మరోసారి స్పష్టమైంది. ప్రధాని మోడీ తాజా అమెరికా పర్యటన అందుకు ఒక ఉదాహరణ.

గత ఆరు దశాబ్దాల్లో ఐర్లండ్ గడ్డమీద అడుగిడిన తొలి భారత ప్రధాని నరేంద్రమోడీయే కావడం విశేషం. ఏడురోజుల ఈ పర్యటనను ఆయన ఇటీవల జయప్రదంగా ముగించడమే కాక, ఆశించిన లక్ష్యాలను సాధించుకొచ్చారు. స్ఫూర్తిదాయకమైన ప్రసంగాలతో, భారతదేశ ప్రతిష్టను ఇనుమడింపజేసే క్రమశిక్షణ-నడవడికతో, మనసులు కదిలించే మాటలతో ఆయన అందరినీ ఆకట్టుకున్నారు. పలు దేశాల అధినేతలు ఆయన మాటలకు ముగ్ధులయ్యారు. ఆయనలో కనిపించే దీక్షాదక్షతలు చూసి ఆశ్చర్యచకితులయ్యారు. అమెరికాలోని న్యూయార్క్‌లో శ్వేత సౌధాధిపతి బరాక్ ఒబామాతో జరిగిన చర్చల్లోనూ మోడీ తనదైన శైలిలో ప్రసంగించి ఆకట్టుకున్నారు. ఐక్యరాజ్య సమితి సర్వప్రతినిధి సభ ప్రత్యేక శిఖరాగ్ర సమావేశంలోనూ తనదైన ముద్ర వేసి 'దటీజ్ మోడీ' అన్పించుకున్నారు.

అమెరికా అధ్యక్షుడు ఒబామా..మోడీ ఆత్మీయ ఆలింగనంతో అక్కడ ఈ ఇరు దేశాధినేతల సమావేశం ప్రారంభమైంది. ఎంతో సుహృద్భావపూరిత వాతావరణంలో జరిగిన ఈ సమావేశంలో భారత్-అమెరికాల మధ్య వ్యూహాత్మక భాగస్వామ్యాన్ని మరింతగా మెరుగుపరుచుకోవాలని మోడీ-ఒబామా ఈ సమావేశంలో నిర్ణయించుకోవడమే కాక, ఉగ్రవాదంపై పోరు, రక్షణ, సముద్రజలాల భద్రత, వాతావరణ మార్పులు, ఆర్థిక సంబంధమైన అంశాల్లో పరస్పర సహకారాన్ని పెంపొందించుకోవడానికి సమ్మతించడం భారత్-అమెరికా సంబంధ బాంధవ్యాల్లో మరో ముఖ్యమైన ముందడుగు అనే చెప్పవచ్చు. ఈ సందర్భంగా భద్రతామండలిలో శాశ్వత సభ్యత్వం కోసం భారత్ అభ్యర్థిత్వాన్ని బలపరుస్తామని అమెరికా, బ్రిటన్, ఫ్రాన్స్‌ల నుంచి సూచనప్రాయమైన హామీని పొందగలగడం, జపాన్, జర్మనీ, బ్రెజిల్ దేశాధినేతలతోనూ సంప్రదింపులు జరిపి ఐరాసలో సంస్కరణలకు జి-4 పేరుతో ఉమ్మడిగా డిమాండ్ చేయడం ఇవన్నీ మోడీ ప్రతిభాపాటవాలకు నిదర్శనాలేనని ప్రత్యేకించాల్సిన అవసరం లేదు.

ముఖ్యంగా, ఉగ్రవాదంపై పోరుకు మరింత సహకారం అందించుకునేందుకు అమెరికా-భారత్‌లు అంగీకరించడం.. ప్రధాని మోడీ తొలి నుంచి ఉగ్రవాదంపై ఉమ్మడిపోరు చేయాలనే సంకల్పానికి క్రమంగా ఒక ఆచరణ రూపం వస్తోందనే అనవచ్చు. భద్రతా మండలిలో భారత్‌కు శాశ్వత సభ్యత్వానికి మద్దతు ఇస్తున్నందుకుగాను ఒబామాకు ఈ సందర్భంగా మోడీ కృతజ్ఞతలు చెప్పి, భారత్-అమెరికా భాగస్వామ్యంతో పలు వ్యూహాత్మక, భద్రతాపరమైన ఆందోళనలకు పరిష్కారం లభిస్తుందని పేర్కొంటే, ఒబామా కూడా అదే సంతోషం వ్యక్తం చేస్తూ, రక్షణ, భద్రత, ఆర్థిక, వాణిజ్య రంగాల్లో మోదీని గొప్ప భాగస్వామిగా అభివర్ణించడం విశేషం. శుద్ధ ఇంధనాల దిశగా మోడీ చూపుతున్న దూకుడు స్వభావం తమను ఉత్సాహపరిచిందని ఒబామా అంటూ, పారిస్ సదస్సులో భారత్ వినిపించనున్న వాణి.. దశాబ్దాల వరకు ప్రపంచానికి మార్గనిర్దేశనం చేస్తుందనే విశ్వాసం వ్యక్తం చేశారంటే, అంతటి గొప్ప విశ్వాసాన్ని వారిలో కలిగించగలిగిన ఆ స్ఫూర్తి ప్రధాని మోడీదేననడం అతిశయోక్తేమీ కాదు.

తొలుత, సిలికాన్ వ్యాలీలో ఐటి దిగ్గజాలతో సమావేశాలు జరిపిన అనంతరం మోడీ న్యూయార్క్ చేరుకున్నారు. అనంతరం బ్రిటన్ ప్రధాని డేవిడ్ కామెరూన్‌తో, ఆ తర్వాత ఫ్రాన్స్ అధ్యక్షుడు ఫ్రాంకోయిస్ హోలెండ్‌తో ఆయన చర్చలు జరిపారు. ఈ సందర్భంగా అనుకోని అతిథిగా మైక్రోసాఫ్ట్ సహ వ్యవస్థాపకులు బిల్ గేట్స్ కూడా వచ్చి కలవగా, ఆయనతోనూ మోదీ చర్చలు జరిపారు. అంతేకాదు, ఐక్యరాజ్య సమితి సర్వప్రతినిధి సభ సందర్భంగా వివిధ దేశాధినేతలతో కలసి నరేంద్రమోడీ హాజరయ్యారు. అక్కడ ఐరాస సెక్రటరీ జనరల్ బాన్ కీ మూన్ ఇచ్చిన విందులో అత్యంతముఖ్యులు ఆశీనులయ్యే చోట అమెరికా అధ్యక్షుడు బరాక్ ఒబామా, రష్యా అధ్యక్షుడు వ్లాదిమిర్ పుతిన్‌లతో కలసి భారత ప్రధాని నరేంద్ర మోడీ ఆశీనులు కావడం భారతదేశం ప్రతిష్టను ఇనుమడింపజేసే విషయమని వేరే చెప్పనక్కర లేదు.

అంతకుముందు, శాన్‌జోస్‌లో విశ్వవిఖ్యాత టెక్ దిగ్గజాలుగా వున్న పలు సంస్థల ముఖ్య అధిపతులతో ప్రధాని మోడీ సమావేశాలు జరిపి వారి మనసులు కూడా గెలుచుకున్నారు. మైక్రోసాఫ్ట్, గూగుల్, సిస్కో, క్వాల్కాం, అడోబ్ తదితర ప్రఖ్యాత సంస్థల సిఇఓలతో మాట్లాడి వారి నుంచి భారత్ అభ్యున్నతికి అవసరమైన హామీలనూ పొందగలిగారు. తద్వారా మోడీ తన 'డిజిటల్ ఇండియా' స్వప్నాన్ని సాకారం చేసుకునేందుకు బాటలు వేసుకున్నారు. శాన్‌జోస్ వేదిక మీద 350 మంది విఖ్యాత సిఇఓలు వుండగా, వారిలో అత్యధికశాతం మంది మోడీ కలలను సాకారం చేసేందుకు సంసిద్ధతను వ్యక్తం చేశారంటే మోడీ సంకల్పబలం ఎంత గొప్పదో ఊహించుకోవచ్చు. ఇవన్నీ జరిగితే భవిష్యత్‌లో భారత్ సాంకేతికపరంగా మరింత వేగం అందు కుంటుంది. దాదాపు 5 వందల ప్రధాన రైల్వేస్టేషన్లలో గూగుల్ సంస్థ ఉచిత వైఫై సౌకర్యం కల్పిస్తామని అంటుండగా, 5 లక్షల గ్రామాల్లో బ్రాడ్‌బ్యాండ్ సేవలందించేందుకు మైక్రోసాఫ్ట్ సంసిద్ధంగా వుంది. భారత్‌లో వాణిజ్య విస్తరణకు, విదేశీ పెట్టుబడులకు దారులు తెరవడంతో అనేక భారీ సంస్థలు రంగంలోకి వస్తుండడంతో భారత్‌లో తయారీరంగం మరింతగా ఊపందుకుంటోంది. తద్వారా భారత్‌లో ఉద్యోగాలకు కొరత లేకుండా యువతకు మంచి ఉపాధి కల్పించవచ్చు. ఇన్ని లక్ష్యాలు, ఇన్నెన్ని ఆశయాలతో కలగలిసిన మోడీ అమెరికా పర్యటన దిగ్విజయంగా జరగడం ఎంతో శుభపరిణామం. ఇవన్నీ కార్యరూపంలోకి వస్తే భారత్‌ను డిజిటల్ ఇండియా చేయాలన్న మోడీ కలలు సాకారమైనట్లే!.. ఆ మంచిరోజు కోసం వేచి చూద్దాం!..

# పర్యాటక రంగానికి రూ.78కోట్లు

**- జిల్లా ఏజేసీ రాజ్‌కుమార్**

నెల్లూరుజిల్లాలో పర్యాటక రంగ అభివృద్ధికి ప్రభుత్వం రూ.78కోట్లు మంజూరు చేసిందని జిల్లా అదనపు జాయింట్ కలెక్టర్ రాజ్‌కుమార్ తెలిపారు. ఆదివారం సాయంత్రం నెల్లూరులోని ఓ హోటల్‌లో ప్రపంచ పర్యాటక దినోత్సవాన్ని పురస్కరించుకుని జిల్లా పర్యాటక శాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమాలు అలరించాయి. ఈ సందర్భంగా ఏజేసి మాట్లాడుతూ జిల్లా పర్యాటకంగా అభివృద్ధి చెందితే ప్రజలు, విద్యార్థులు ఆర్థికం, వినోదం, విజ్ఞాన పరంగా అభివృద్ధి సాధిస్తారని, సింగపూర్, మలేషియా స్థాయిలో ఇక్కడ కూడా పర్యాటక రంగాన్ని అభివృద్ధి చేయాలనే సంకల్పంతో ముందుకు సాగుతున్నామన్నారు. జిల్లా పర్యాటకాధికారి నాగభూషణం మాట్లాడుతూ జిల్లాలో స్థానిక పర్యాటక ప్రదేశాలను అభివృద్ధి చేసేందుకు ప్రభుత్వం రూ. 2కోట్లు మంజూరు చేసిందన్నారు. ఈ సందర్భంగా ప్రభుత్వ సంగీత నృత్య కళాశాల ప్రిన్సిపల్ సి.మునికుమార్, శ్రీ గురుకృప కళాక్షేత్రం అధినేత్రి సురభి గాయత్రి శిష్య బృందం ప్రదర్శించిన కూచిపూడి, భరతనాట్యం, వివిధ నృత్య రూపకాలు అందరినీ ఆకట్టుకున్నాయి. ఈ కార్యక్రమంలో ఆర్‌డబ్ల్యుఎస్ ఎస్ఇ రామిరెడ్డి, భూగర్భ జల శాఖ డిప్యూటి డైరెక్టర్ రమేష్‌బాబు, ఏపి టూరిజం డివిఎం వీరనారాయణ, డిఇఓ ఆంజనేయులు పాల్గొన్నారు.



# టిడిపి ఏకపక్ష నిర్ణయాలు మానుకోవాలి

టిడిపి నాయకులు ఏకపక్ష నిర్ణయాలు మానుకోవాలని, మిత్రపక్షంగా వున్న బిజెపికి కొన్ని ప్రాంతాల్లో టిడిపి నాయకులు అవకాశాలు కల్పించకుండా ఏకపక్షంగా వ్యవహరిస్తున్నారని, అందుకు ఇటీవల జరిగిన సాగునీటి ఎన్నికలే నిదర్శనమని బిజెపి రాష్ట్ర అధికార ప్రతినిధి కర్నాటి ఆంజనేయరెడ్డి అన్నారు. ఆదివారం ఆయన రాపూరులో విలేకరులతో మాట్లాడుతూ, టిడిపి నాయకులు బిజెపిని పట్టించుకోవడం లేదని అసంతృప్తి వ్యక్తం చేశారు. ఈ విషయాన్ని తాము ఇరుపార్టీల అధిష్టానం దృష్టికి తీసుకువెళ్తామని అన్నారు. రాష్ట్రానికి ప్రత్యేకహోదాపై బిజెపి స్పష్టమైన వైఖరితోనే వుందని త్వరలో తగు నిర్ణయం తీసుకుంటారని ఆయన ఈ సందర్భంగా పేర్కొన్నారు.

## మత పిచ్చి వదులుకోండి

2014 ఎన్నికల్లో రాష్ట్రంలో వైసిపి అధికారంలోకి రాకపోవడానికి ప్రధాన కారణాలలో ఒకటి వై.యస్. కుటుంబసభ్యుల మతపిచ్చి. ఆ కుటుంబసభ్యులు బహిరంగ మత ప్రచారాలలో పాల్గొన్నారు. ఇది హిందువులలోని కొన్ని వర్గాల వారికి నచ్చలేదు. వై.యస్.కు అండగా నిలిచిన ఈ వర్గాలు జగన్‌కు దూరమయ్యాయి. అయినా వై.యస్. కుటుంబసభ్యుల్లో మార్పొచ్చినట్లు లేదు. ఇటీవల హైదరాబాద్‌లోని ఓ చర్చిలో జరిగిన కార్యక్రమంలో వైసిపి క్రిస్టియన్ పార్టీ అంటూ మాట్లాడి మిగతా వర్గాల వారిని దూరం చేసుకుంటున్నారు.

సి.రాజీవి, నెల్లూరు.

## జీవో జారీ చేయాలి

మన జీవితం సుఖసంతోషాలతో సాగితే అది మన అదృష్టం. భారత ప్రజల జీవితాలు సుఖసంతోషాలతో సాగాలంటే ఒక చిన్న చిట్కా! అదేమిటంటే మన పేరులో ఒక అక్షరం మార్చుకుంటే అదృష్టం పెరుగెత్తుకుంటూ వచ్చి, మన తలుపుతడ్తుంది! అందుకే ప్రజలందరూ ఆధార్ కార్డులో ఉన్న పేరులో ఒక అక్షరం మార్చుకోవాలని ప్రధాని మోడీ జీవో జారీ చేయాలి!

కురుగూరు రంగనాథం, నెల్లూరు.

## ఆటంకాలు తొలగించాలి

నెల్లూరుజిల్లాలో పెరిక బలిజ కుల సర్టిఫికేట్లు ఇచ్చే విషయంలో ఆటంకాలు తొలగించడానికి మంత్రి పి.నారాయణ కృషి చేయాలి. జిల్లా కలెక్టర్ జానకి, జాయింట్ కలెక్టర్ ఇంతియాజ్‌అహ్మద్‌లకు ఈ కుల సర్టిఫికేట్లు జారీ చేసే విధంగా మార్గదర్శకాలు ఇవ్వాలి. ఈ సర్టిఫికేట్ల విషయంలో గ్రామీణ ఎమ్మెల్యే కోటంరెడ్డి శ్రీధర్‌రెడ్డి అధికారుల మీద ఒత్తిడి తెచ్చారు. చిత్తూరు, ప్రకాశం, కృష్ణ, గుంటూరు జిల్లాల్లో పెరిక బలిజలకు బి.సి సర్టిఫికేట్లు ఇస్తున్నారు. నెల్లూరు జిల్లాలో మోకాలడ్డడం సరికాదు.

పాలంకి విష్ణుప్రియ, నెల్లూరు.

## కుక్కల బెడద

జిల్లాలోని మారుమూల ప్రాంతాలతో పాటూ నెల్లూరు నగరంలో కూడా కుక్కల బెడద ఎక్కువగా ఉంటోంది. వీధులలో కుక్కల సంఖ్య నానాటికీ పెరుగుతోంది. కుక్కలు ఎవరి మీద పడి కరుస్తాయో తెలియని పరిస్థితి. కుక్కల వల్ల సంభవించే రేబిస్ వ్యాధిపై చాలామందికి అవగాహన లేదు. జిల్లా వైద్య శాఖాధికారులు రేబిస్ వ్యాధిపై అవగాహన కల్పించాలి. కుక్క కరిచాక సరైన వైద్యం చేయించుకోకపోతే చాలా ప్రమాదకరం. వీధికుక్కలను అరికట్టడానికి కార్పొరేషన్, మున్సిపాల్టీలు, పంచాయితీల అధికారులు చర్యలు తీసుకోవాలి.

పెండేల రాజశేఖర్, నెల్లూరు.

ప్రజావాణి
LAWYER WEEKLY
Nellore - 524003.
No Clearance on sunday

## అధికార జులుం

ప్రజాస్వామ్యయుతంగా సమస్యలపై నిరాహారదీక్ష చేసే హక్కు ఎవరికైనా ఉంటుంది. ప్రత్యేకహోదా కోసం చంద్రబాబు ఎలాగూ ప్రయత్నించడం లేదు. జగన్ దీక్ష చేయాలనుకుంటే అడ్డంకులు సృష్టించడం సిగ్గుచేటు. అధికారం చేతిలో ఉంది కదా, ఏమైనా చేయొచ్చనుకుంటే సమయం వచ్చినప్పుడు ప్రజలే బుద్ధి చెబుతారు.

సి.బాబ్జీ, నెల్లూరు.

# మా దైవం పెద్దాయన





తరతరాలుగా మా కులదైవంగా మంచిని బోధిస్తూ... మాకు తోడుగా నీడగా ... మమ్మల్ని ఆశీర్వదిస్తూ... మా కుటుంబానికి పెద్దదిక్కుగా ఉంటున్న
శ్రీపతి పండితారాధ్యుల కుటుంబ పెద్ద, త్యాగరాజభిక్షువు శ్రీపతి పండితారాధ్యుల సాంబమూర్తి గారి విగ్రహావిష్కరణ సందర్భంగా మా శుభాకాంక్షలు.
మా దైవం, పెద్దాయన చరిత్రను నెల్లూరీయుల స్మృతిలో చిరస్మరణీయం చేస్తున్న వారి కుమారుడు,
ప్రముఖ సినీ నేపధ్యగాయకుడు శ్రీ ఎస్.పి.బాలసుబ్రహ్మణ్యం గారికి మా శుభాభివందనాలు.






వీరిశెట్టి నాగరాజం- శ్రీమతి నరసమ్మ కుటుంబం



## మధురగానాల కోయిలమ్మలు

# 'సర్వేపల్లి సిస్టర్స్'



**'సర్వేపల్లి సిస్టర్స్'..అంటే దాదాపు అందరికీ సుపరిచితమే. ఇటీవలే పాటల పూదోటలోకి వచ్చిన మధురగానాల కోయిలమ్మలు వీరు. సంగీత రంగంలో వున్నవారికీ, సంగీతాభిమానులకీ వీరిద్దరూ బాగా తెలిసినవారే. చిన్నవారే అయినా సంగీతరంగంలో సుమధుర గానంతో అడుగిడి.. ఆ రంగంలో ప్రముఖమైన స్థానం సాధించుకున్నారు. చిన్నారులే అయినా.. సంగీతమే ప్రాణంగా ఎదుగుతూ, సరిగమ పదనిసల సుమధురిమలను బాగా ఆకళింపుచేసుకుని సుస్వరాలతో పాడుతూ, శృతిపక్వంగా గీతాలను ఆలపిస్తూ అందరి ప్రశంసలూ అందుకుంటున్నారు. సింహపురి సీమ ముద్దుబిడ్డలైన వీరు సంగీతరంగంలో నెల్లూరుకు మరింత ఖ్యాతి తెచ్చేందుకు కృషి చేస్తున్నారు.**




వారి పాట వింటే చాలు.. శ్రోతలు కరతాళధ్వనులు చేయాల్సిందే. వారి గానమాధుర్యానికి ఎవరైనా సరే ముగ్ధులు కావాల్సిందే. అందుకే సర్వేపల్లి సిస్టర్స్ పాటలంటే అనేకమంది సంగీతాభిమానులకు అపారమైన అభిమానం. చిన్నారులే అయినప్పటికీ వారి గాత్రంలో వున్న మాధుర్యం అలాంటింది. సర్వేపల్లి సిస్టర్స్‌గా పేరొందిన సర్వేపల్లి శ్రేయ, సర్వేపల్లి రాజలక్ష్మి.. ఇద్దరూ ఇద్దరే అన్నట్లుగా సంగీతంలో పోటీ పడుతుంటారు. వీనుల విందైన గానంతో అందరి మన్ననలూ అందుకుంటున్న ఈ చిన్నారులిద్దరూ నెల్లూరుకు చెందిన వారు కావడం సింహపురికే గర్వకారణం. తండ్రి నెల్లూరులో సుప్రసిద్ధ వైద్యులు డాక్టర్ సర్వేపల్లి అజయ్ కుమార్. తల్లి పేరు డాక్టర్ లక్ష్మీ శారద. తల్లిదండ్రులు ఇద్దరూ మంచి వైద్యులు. వీరి కుమార్తెలు శ్రేయ–రాజలక్ష్మి ఇద్దరూ సంగీత ప్రపంచంలోకి రావడం, తమ మధురస్వరాలతో అందరినీ ఆకట్టుకుంటుండడం ఒక విశేషం. అటు తల్లిదండ్రుల ప్రోత్సాహం, ఇటు గురువుల సహకారం రెండూ కలసి వెరసి ఈ ఇద్దరు చిన్నారులనూ సంగీత ప్రపంచంలో ఒక ప్రత్యేకత సంతరించుకునేలా చేశాయి.

**బాలూగారి ఆశీస్సులందుకున్న శ్రేయ :**

సర్వేపల్లి శ్రేయ ప్రస్తుతం జూనియర్ ఇంటర్ చదువుతోంది. చిన్నతనం నుంచి సంగీతంలో ఎంతో ఆసక్తితో గురువుల వద్ద శిక్షణ పొందుతోంది. 2003 నుంచి 2008 దాకా ప్రముఖ సంగీత విద్వాంసురాలు శ్రీమతి శైలజా వాణిశ్రీ వద్ద కర్నాటక సంగీతంలో శిక్షణ పొందింది. మూడేళ్ళ వయసు కూడా దాటక ముందే శ్రేయ, బాలల దినోత్సవం సందర్భంగా నెల్లూరు ఐఎంఏ హాలులో జరిగిన సంగీత పోటీల్లో గానం చేసి ప్రథమ బహుమతి సాధించింది. ఆ తర్వాత 2008 నుంచి ప్రసిద్ధ సంగీత విద్వాంసులు డి.వి సురేష్‌రావు, సంగీతాచార్య డా.వైజర్సు బాలసుబ్రహ్మణ్యం (హైదరాబాద్)ల వద్ద సంగీతంలో శిక్షణ పొందింది. అనేక సంగీత కార్యక్రమాల్లో శ్రేయ తన అమోఘమైన ప్రతిభా పాటవాలను చాటుతూ ఎన్నో బహుమతులను, ఘన పురస్కారాలను అందుకుంటోంది. ఇటీవలనే 'పాడుతా తీయగా' కార్యక్రమంలో పాల్గొని, అద్భుతమైన తన గానంతో శ్రీ ఎస్పీ బాలసుబ్రహ్మణ్యంగారి ప్రశంసాపూర్వకమైన ఆశీస్సులు అందుకోవడం విశేషం. బహుమతి ద్వితీయమైనా, అద్వితీయంగా గానం చేసి శ్రేయ అందరినీ ఆకట్టుకుంది. 'పాడుతా తీయగా' కార్యక్రమంలో పాల్గొనడం తన అదృష్టమని, అక్కడ సాక్షాత్తూ శ్రీ బాలసుబ్రహ్మణ్యంగారి ప్రశంసలందుకోవడం తానెన్నటికీ మరచిపోలేననీ శ్రేయ వినమ్రంగా పేర్కొంటోంది. కాగా, శ్రేయ ఇప్పటిదాకా ఇంకా పలు సంగీత పోటీల్లో పాల్గొని మంచి బహుమతులు అందుకుంది. 2002లో నెల్లూరు ఐఎంఏ హాలులో జరిగిన బాలల దినోత్సవ కార్యక్రమంలో కర్నాటక సంగీతంలో ప్రథమ బహుమతి పొందింది. అదే విధంగా, 2007లో విశాఖపట్నంలో నాట్యరవళి అకాడమీ వారు నిర్వహించిన సంగీత పోటీల్లో అవార్డు సాధించింది. 2011లో నేదునూరి కృష్ణమూర్తి ట్రస్ట్ (హైదరాబాద్) వారు నిర్వహించిన అన్నమయ్య కృతుల గానంలో ప్రథమ బహుమతి అందుకుంది. ఆ తర్వాత, జాతీయ స్థాయిలో కర్నాటక సంగీతంలో సిసిఆర్‌టి, భారత ప్రభుత్వంవారు ఉన్నత శిక్షణకు ఇచ్చే మెరిట్ స్కాలర్‌షిప్‌కు ఎంపికైంది. 2013లో నెల్లూరులో భిక్షాటనపూర్వక త్యాగరాజ స్మరణోత్సవ సభ ఆధ్వర్యంలో నిర్వహించిన సంగీత పోటీల్లో ప్రథమ బహుమతిని సాధించింది. 2012లో శ్రీ గణపతి సచ్చిదానందస్వామి వారి సమక్షంలో తొలి శాస్త్రీయ సంగీత కచేరీ నిర్వహించి, స్వామివారి ఆశీస్సులు అందుకుంది. 2011లో హైదరాబాద్‌లో ఆంధ్ర బాలానంద సంఘం వారు నిర్వహించిన సంగీతపోటీల్లో ద్వితీయ బహుమతిని అందుకుంది 2012లో మద్రాస్ మ్యూజిక్ అకాడమీవారు నిర్వహించిన అన్నమయ్య కృతుల పోటీలో తృతీయ బహుమతినందుకుంది. 2013లో దూరదర్శన్–సప్తగిరి వారు నిర్వహించిన సంగీత పోటీల్లో ప్రథమ బహుమతి సాధించింది. 2014లో ఈ టీవీ వారు నిర్వహించిన పాడుతా తీయగా కార్యక్రమంలో గానం చేసి ద్వితీయ బహుమతిని అందుకుంది. ఈ ఏడాది అక్టోబర్‌లో చెన్నైలో కేంద్రప్రభుత్వం నిర్వహించనున్న 36వ నేషనల్ కల్చరల్ ఫెస్టివల్స్‌లో పాల్గొనబోతోంది. దత్తాత్రేయ స్వామి మరియు సచ్చిదానంద స్వామీజీలపై వలజి రాగంలో థిల్లానా రూపొందించడమే కాక, 'శివారాధనే తపోసాధన' అనే కృతిని కూడా రూపొందించడం ఎంతో విశేషం. అంతేకాక, టిటిడివారి కోసం 10 అన్నమయ్య కీర్తనల ఆడియో సి.డి.ని వెలువరించింది. శ్రీ పొట్టి శ్రీరాములు తెలుగ విశ్వవిద్యాలయం నుంచి సంగీతంలో సర్టిఫికెట్ పరీక్షలో డిస్టింక్షన్ పొందింది. ఇలా సంగీతరంగంలో ప్రతిభా పాటవాలతో రాణిస్తూ శ్రేయ అందరి ప్రశంసలూ అందుకుంటోంది.

**సంగీతలక్ష్మి... 'సర్వేపల్లి రాజలక్ష్మి' :**

తన సోదరి శ్రేయ లాగానే రాజలక్ష్మి కూడా సంగీత సాధనలో ప్రత్యేక శ్రద్ధ చూపుతోంది. అక్కాచెల్లెళ్ళు ఇద్దరూ కలసి పలు సంగీత కచ్చేరీలు కూడా నిర్వహించి 'సర్వేపల్లి సిస్టర్స్'గా సంగీతరంగంలో రాణిస్తూ అందరి ప్రశంసలూ పొందుతున్నారు. తనకంటే చిన్నదైన రాజలక్ష్మి అంటే శ్రేయకు ఎనలేని అభిమానం. శ్రేయ సంగీతం సాధన చేస్తుంటే, రాజలక్ష్మి చెంతనే వుండాల్సిందే. పసితనం నుంచే సంగీతసాధన చేస్తున్న రాజలక్ష్మి తన గానమాధుర్యంతో సంగీతలక్ష్మిగా అందరి ప్రశంసలూ అందుకుంటోంది. గురువులు, తల్లిదండ్రుల ప్రోత్సాహంతో రాణిస్తూ అందరి మన్ననలూ పొందుతోంది. నెల్లూరులో శ్రీ త్యాగరాజ స్మరణోత్సవ సభవారు నిర్వహించిన సంగీత పోటీల్లో పాల్గొని, వీనులవిందైన కంఠస్వరంతో త్యాగరాజస్వామి కీర్తనలను గానం చేసి ప్రథమ బహుమతిని సాధించింది. అదే విధంగా, హైదరాబాద్‌లో బాలభవన్ వారు నిర్వహించిన సంగీత పోటీ ల్లోనూ పాల్గొని తృతీయ బహుమతిని అందుకుంది. ఆ తర్వాత మళ్ళీ శ్రీ త్యాగరాజ స్మరణోత్సవ సభ వారు నిర్వహించిన సంగీత పోటీల్లోనూ తృతీయ బహుమతిని పొందింది. ఇంకా, నెల్లూరులోని వివిధ కళా సంస్థల వారు నిర్వహిస్తున్న అనేక సంగీత కార్యక్రమాల్లోనూ, సినీగీతాల పోటీల్లోనూ పాల్గొని బహుమతులు సాధించిన ఈ చిన్నారి, ఎందరో ప్రముఖుల ప్రశంసలు, ఆశీస్సులు అందుకుంది. భవిష్యత్తులో వీరిద్దరూ మరింత ప్రతిభతో రాణించి సంగీతరంగంలో సింహపురి ఘనకీర్తిని చాటుతూ 'సర్వేపల్లి సిస్టర్స్'గా మరింత ప్రఖ్యాతి చెందుతారని ఆశిద్దాం!












# కోటంరెడ్డి అసంతృప్తి!

వైయస్సార్సీపీ జిల్లా అధ్యక్ష పదవిని కాకాణి గోవర్ధన్‌రెడ్డికి ఇవ్వడంపై నెల్లూరు గ్రామీణ ఎమ్మెల్యే కోటంరెడ్డి శ్రీధర్‌రెడ్డి అసంతృప్తిగా వున్నట్లు తెలుస్తోంది. దీనివల్లే ఆయన నెల్లూరులోని జిపిఆర్ గ్రాండ్ కల్యాణ మండపంలో జరిగిన పార్టీ విస్తృతస్థాయి సమావేశానికి హాజరు కాలేదని సమాచారం. ఈ సభకు పోకుండా ఆయన తన అసంతృప్తిని చాటుకున్నారు.

పార్టీ అధ్యక్ష పదవికి ప్రసన్నకుమార్‌రెడ్డి రాజీనామా చేసాక, ఈ పదవిని తీసుకోవడానికి ఎవరూ ఆసక్తి చూపలేదు. కోటంరెడ్డి శ్రీధర్‌రెడ్డి మాత్రం అధిష్టానం పిలిచి ఇస్తే బాధ్యతలు నిర్వర్తించడానికి సిద్ధపడ్డాడు. అయితే పార్టీ అధిష్టానం అనూహ్యంగా కాకాణికి అధ్యక్ష పగ్గాలు అప్పగించింది. కాకాణి అధ్యక్షుడు కావడం కోటంరెడ్డికి సుతారం ఇష్టం లేదు. ఆయనకు బదులు ఇంకెవరు అధ్యక్షుడై వున్నా కోటంరెడ్డి మద్దతు పలికుండేవాడు. కాకాణి అంటే ఇష్టం లేకే తన అసంతృప్తిని బయటపెట్టినట్లు తెలుస్తోంది.

# కొండ్రెడ్డిదే 'విజయ'ం



జిల్లా పాల ఉత్పత్తిదారుల పరస్పర సహాయ సహకార సమితి(విజయ డెయిరీ) ఛైర్మెన్‌గా ఆదాల ప్రభాకర్‌రెడ్డి ముఖ్యఅనుచరుడు కొండ్రెడ్డి రంగారెడ్డి వరుసగా రెండోసారి ఎన్నికయ్యారు. సెప్టెంబర్ నెలాఖరుతో ఆయన తొలివిడత ఛైర్మెన్ పదవీకాలం ముగియడంతో డైరెక్టర్‌గా తిరిగి ఎన్నిక కావాల్సి వచ్చింది. సెప్టెంబర్ 26వ తేదీన ఒక డైరక్టర్ పదవికి ఎన్నిక నిర్వహించగా అల్లూరు మండలం నార్త్‌మోపూరు సొసైటీ నుండి కొండ్రెడ్డి రంగారెడ్డి, టిపి గూడూరు మండలం పోట్లపూడి సొసైటీ నుండి చిల్లకూరు సుధీర్‌రెడ్డిలు పోటీ పడ్డారు. ఇవి పార్టీ రహిత ఎన్నికలైనప్పటికీ తెలుగుదేశం మద్దతుదారుగా కొండ్రెడ్డి రంగారెడ్డి, వైసిపి మద్దతుదారుగా చిల్లకూరు సుధీర్‌రెడ్డిలు హోరాహోరీ తలపడ్డారు. తెలుగుదేశం అధికారంలో ఉండడంతో రంగారెడ్డికి కలిసొచ్చింది. పార్టీలోని జిల్లా నాయకులంతా ఆయన విజయం కోసం కృషి చేసారు. వైసిపి నాయకులు దీనిపై పెద్దగా పట్టుబట్టకున్నా సుధీర్‌రెడ్డి గట్టి పోటీనే ఇచ్చాడు. మొత్తం 130 మంది సొసైటీ సభ్యులు తమ ఓటు హక్కును వినియోగించుకోగా రంగారెడ్డికి 75ఓట్లు, సుధీర్‌రెడ్డికి 55ఓట్లు పడ్డాయి. రెండోసారి ఛైర్మెన్‌గా ఎన్నికైన రంగారెడ్డిని టీడీపీ నాయకులు, అభిమానులు, విజయడెయిరీ సిబ్బంది అభినందించారు.

# మితిమీరిన వేగానికి కళ్ళెం

## - జిల్లా ఎస్పీ గజరావు భూపాల్

వాహనాల మితిమీరిన వేగానికి కళ్ళెం వేసి, రోడ్డు ప్రమాదాలను నివారించేందుకు జిల్లా ఎస్పీ గజరావుభూపాల్ సత్వర చర్యలు తీసుకుంటున్నారు. వాహనాలు వేగంతో వెళ్ళడం, నిబంధనలను పాటించకపోవడం వంటి అంశాలపై ఆయన దృష్టి సారించారు. ముఖ్యంగా, జాతీయ రహదారుల్లో వెళ్తున్న వాహనాలు అత్యంత వేగంతో వెళ్తూ, ప్రమాదాలకు కారణమవు తున్నాయని, ఎన్నిసార్లు రోడ్డు భద్రతా వారోత్సవాలు నిర్వహించి ప్రమాదాల నివారణకు సూచనలు చేస్తున్నా పెద్దగా ప్రయోజనం వుండడం లేదని ఆయన అసంతృప్తి వ్యక్తం చేశారు. రోడ్డు ప్రమాదాల బారిన పడి ఎంతోమంది ప్రాణాలు గాలిలో కలిసిపోతున్నాయని, ఆయా కుటుంబాలవారి వేదనారోదనలు హృదయవిదారకమని, ఈ ప్రమాదాల వల్ల పలు కుటుంబాలు దిక్కుమొక్కూ లేక రోడ్డున పడుతున్నాయని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. అందుకే రోడ్డు ప్రమాదాల నివారణకు ప్రభుత్వం ప్రత్యేక చర్యలు చేపట్టిందని ఆయన అన్నారు. ప్రమాదాల నివారణకు ప్రత్యేక వాహనాలను కూడా ప్రభుత్వం పోలీసుశాఖకు సమకూర్చిందన్నారు. అంతేకాక వాహనాల వేగాన్ని నియంత్రించేందుకు ప్రత్యేక పరికరాలను కూడా అందజేసిందని ఆయన తెలిపారు. దీంతో, మితిమీరిన వేగంతో వెళ్ళే వాహనాలను గుర్తించి జరిమానాలు



విధిస్తున్నామని ఆయన తెలిపారు. ఈ ప్రత్యేక చర్యల వల్ల వాహనాలను అదుపుచేసి, ప్రమాదాలు నివారించేందుకు తగు చర్యలు తీసుకుంటున్నామన్నారు. ఇటీవల ఒక రాత్రి ఆయన సర్వేపల్లి రోడ్డు కూడలిలో వుండి వాహనాల వేగాన్ని తనిఖీ చేసిన సందర్భంగా ఆయన ఈ విషయాలను వెల్లడించారు. ఈ కార్యక్రమంలో ఎస్పీ వెంట ట్రాఫిక్ నియంత్రణ అధికారులు, పోలీసులు వున్నారు.







# సింహపురి టైం మారుస్తాం

గూడూరు నుంచి సికిందరాబాద్ వెళ్ళే సింహపురి సూపర్‌ఫాస్ట్ ఎక్స్‌ప్రెస్ రైలు సమయాన్ని త్వరలో మారుస్తామని దక్షిణ మధ్య రైల్వే డిఆర్‌ఎం అశోక్‌కుమార్ తెలిపారు. గత నెల 26న ఆయన నెల్లూరు రైల్వేస్టేషన్‌ను తనిఖీ చేశారు. గతంలో సింహపురి ఎక్స్‌ప్రెస్ నెల్లూరుకు రాత్రి 9.40గంటలకు వచ్చేది. సికింద్రాబాద్‌కు ఉదయం 8గంటలలోపు చేరుకునేది. అయితే మారిన వేళల్లో ప్రస్తుతం సింహపురి ఎక్స్‌ప్రెస్ నెల్లూరుకు రాత్రి 10.40కి రావాల్సి ఉండగా ప్రతిరోజూ ఆలస్యంగా రాత్రి 11గంటలకు నెల్లూరు వస్తుంది. సికింద్రాబాద్‌కు వెళ్ళేసరికి ఉదయం 10గంటల పైన సమయం పడుతోందని ఆయన తెలుసుకున్నారు. ఈ సమస్యలపై ప్రయాణీకుల నుంచి అభ్యర్థనలు వచ్చాయని, సింహపురి రైలు సమయాన్ని పాతపద్ధతిలో మార్చేందుకు కృషి చేస్తానన్నారు.



## విద్యార్థులకు కలెక్టర్ అభినందనలు

జాతీయస్థాయి సైన్స్‌ఫెయిర్‌కు ఎంపికైన విద్యార్థులను జిల్లా కలెక్టర్ శ్రీమతి ఎం.జానకి అభినందించారు. గత నెల 26న తన ఛాంబర్‌లో జరిగిన కార్యక్రమంలో ఆ మేరకు విద్యార్థులకు అభినందనలు తెలిపారు. జిల్లాకు చెందిన డి.కొండయ్య, టి.భార్గవ్, యుఎఎస్ సాయిచాణుక్య, కె. విజయలక్ష్మి, ఎం. నవీన్, జి ఉజ్వల తదితర విద్యార్థులు జాతీయస్థాయి సైన్స్ ఫెయిర్‌కు ఎంపిక కావడం అభినందనీయమన్నారు. ఈ కార్యక్రమంలో ఏజేసీ రాజ్‌కుమార్ , డిఇఓ ఆంజనేయులు, పాంబశివరావు తదితర అధికారులు పాల్గొని విద్యార్థులకు అభినందనలు తెలిపారు.



## అపోలోలో రాయితీతో గుండె పరీక్షలు

వరల్డ్ హార్ట్ డే సందర్భంగా సెప్టెంబర్29 నుండి అక్టోబర్ 13వ తేదీ వరకు 15రోజుల పాటు నెల్లూరు అపోలో సూపర్‌స్పెషాలిటీ ఆసుపత్రిలో గుండెకు సంబంధించిన ప్యాకేజీ పరీక్షల్లో 50శాతం రాయితీ ఇస్తున్నట్లు ఆసుపత్రి యూనిట్ హెడ్ డాక్టర్ విష్ణువర్ధన్ తెలిపారు. సోమవారం హరనాథపురంలోని అపోలో ఆసుపత్రిలో విలేకర్లతో మాట్లాడుతూ నగరంలోని ఏసి స్టేడియంలో మూడురోజుల పాటు ఉచితంగా బిపి, షుగర్ పరీక్షలు చేస్తున్నట్లు తెలిపారు. బిపి గాని, షుగర్ గాని ఉంటే ఉచితంగా ఈసీజీ పరీక్ష చేస్తామన్నారు. ఆసుపత్రి కార్డియాలజిస్టు డాక్టర్ విజయ అమర్‌నాథ్‌రెడ్డి మాట్లాడుతూ గుండెజబ్బులపై అవగాహన కల్పించేందుకు చిల్డ్రన్స్ పార్కు నుంచి అపోలో ఆసుపత్రి వరకు మంగళవారం ఉదయం ప్రజలతో కలిసి వాక్ నిర్వహించినట్లు తెలిపారు.

### నెల్లూరు రైల్వేస్టేషన్‌లో
## మూడవ ఎస్కలేటర్

నెల్లూరు ప్రధాన రైల్వేస్టేషన్‌లో గత నెల 26న మూడవ ఎస్కలేటర్‌ను దక్షిణ మధ్య రైల్వే విజయవాడ డివిజనల్ మేనేజర్(డిఆర్‌ఎం) అశోక్‌కుమార్ ప్రారంభించారు. 2-3 ప్లాట్‌ఫారాల మధ్యన నెలక్రితమే నిర్మితమైన ఈ ఎస్కలేటర్‌ను డిఆర్‌ఎం రైల్వేశాఖలో నాలుగవ తరగతి ఉద్యోగిని రమణమ్మతో ప్రారంభింపజేశారు. ఈ సందర్భంగా డిఆర్‌ఎం మాట్లాడుతూ రైల్వేశాఖ ఉద్యోగులకు సమానగౌరవం ఇచ్చేందుకు ముందుంటుందన్నారు. ఎవరు ప్రారంభించినా ప్రయాణీకుల కోసమే అనే విషయం గుర్తుంచుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో నెల్లూరు స్టేషన్ మేనేజర్ షాజహాన్ తదితరులు పాల్గొన్నారు.

### వాత్సల్యలో అలరించిన
## నృత్య ప్రదర్శనలు

నెల్లూరు కొండాయపాలెంరోడ్డులోని జనహిత-వాత్సల్య అనాథాశ్రమంలో గత నెల 26న చిన్నారులు చేసిన నృత్య ప్రదర్శనలు అలరించాయి. ఈ సందర్భంగా వాత్సల్య ఆర్గనైజింగ్ సెక్రటరి సాంబశివరావు మాట్లాడుతూ దాతల సహాయంతో అనాథ, వృద్ధాశ్రమం, స్కూలును నిర్వహిస్తున్నట్లు తెలిపారు. నెలకు రూ.8లక్షలు వరకు ఖర్చవుతోందని, దాతలు విరాళాలను ఇవ్వడం వల్లే నిర్వహణ సాధ్యమవుతోందని తెలిపారు. జనహిత - వాత్సల్య స్వచ్ఛంధ సేవాసంస్థ గౌరవాధ్యక్షుడు సామంతు సుబ్బారెడ్డి, సహాయకార్యదర్శి టివిఎస్ దుర్గాప్రసాద్, కార్యవర్గ సభ్యులు జయప్రకాష్, చలం తదితరులు పాల్గొన్నారు.

# నెల్లూరు కబుర్లు

### నెలరోజులు నెల్లూరుకు దూరంగా...
## కోయంబత్తూరుకు కోటంరెడ్డి

నెల్లూరు గ్రామీణ ఎమ్మెల్యే కోటంరెడ్డి శ్రీధర్‌రెడ్డి నెలరోజుల పాటు నెల్లూరుకు దూరంగా ఉంటున్నారు. ఆయన ఆయుర్వేద వైద్య చికిత్స కోసం కోయంబత్తూరుకు వెళ్లారు. ఎన్నికలకు ముందు మహాపాదయాత్ర చేసే సమయంలో ఆయన ఎడమకాలుకు సమస్య వచ్చింది. నొప్పితో తీవ్రంగా బాధపడేవాడు. అయినా ఆ తర్వాత ఎన్నికలు రావడం, ఎన్నికల్లో ఎమ్మెల్యే కావడం, నిత్యం తన నియోజకవర్గాన్ని అంటిపెట్టుకుని ఉండాల్సి రావడంతో కాలినొప్పిని లెక్కచేయలేదు. ఈమధ్య నియోజకవర్గంలో తిరగడం ఎక్కువ కావడంతో కాలు నొప్పి ఎక్కువైంది. దీంతో వైద్యుల సలహా మేరకు ఆయన ఆయుర్వేద వైద్యచికిత్స కోసం కోయంబత్తూరుకు వెళ్లారు. నెలరోజులు ఆయన ఫోన్ కూడా పనిచేయదు. తాను లేకపోయినా ప్రజా సమస్యలపై స్పందించడానికి, నియోజకవర్గంలో ఎక్కడికైనా వెళ్లి పనిచేయడానికి గాను తాటి వెంకటేశ్వరరావు, బిరదవోలు శ్రీకాంత్‌రెడ్డి, బొబ్బల శ్రీనివాసయాదవ్, లేబూరు పరమేశ్వరరెడ్డి, తన పిఏ సుబ్బయ్యలతో ఒక కమిటీని నియమించారు. కోటంరెడ్డి వచ్చేంతవరకు ఆయన పనులన్నీ వీళ్లే చూడనున్నారు.

## ఆయనో అనర్ఘ రత్నం

**- సహస్ర సభాసింహం బివి నరసింహం**



విఖ్యాత చలనచిత్ర గాయకులు, తన సంగీత సౌరభాలను యావత్‌భారతదేశంలోనే గాక, ప్రపంచ దేశాలలో సైతం గుభాళింపజేసిన, చేస్తున్న మన పండితారాధ్యుల బాలసుబ్రహ్మణ్యంగారి తండ్రిగారైన శ్రీ శ్రీపతి పండితారాధ్యుల సాంబమూర్తిగారు శాస్త్రీయ సంగీత కీర్తికిరీటంలో ఒక అనర్ఘ రత్నం. హరికథకుడిగా, నటుడిగా, శాస్త్రీయ సంగీత స్రష్ఠగా వారి సలిపిన సేవలు నిరుపమానములు, ఆదర్శప్రాయములు. భారతదేశంలో ఎక్కడా లేనివిధంగా భిక్షాటనాపూర్వక త్యాగరాజ ఆరాధనా ఉత్సవాలను సింహపురిలో ప్రతి సంవత్సరం బిచ్చమెత్తి ఒక వారం రోజులపాటు రాష్ట్ర, రాష్ట్రేతర ప్రాంతాల నుంచి మహోత్తమ సంగీత కళాకారులను రావించి, కచ్చేరీలు నిర్వహించి సింహపురి ప్రజలకు శాస్త్రీయ సంగీత విందు అందజేసిన ఘనత శ్రీపతి పండితారాధ్యుల సాంబమూర్తిగారికి దక్కుతుంది. వీరికి అండగా యనమండ్ర వేంకటేశ్వరశాస్త్రిగారు అందించిన సంపూర్ణ సహాయ సహకార సంపత్తులు ఈ సందర్భంగా గుర్తుంచుకోదగినవి. వీరిరువురు కాలధర్మం చెందిన తరువాత వారి కుమారులైన ఎస్పీ బాలసుబ్రహ్మణ్యంగారు, యనమండ్ర నాగదేవిప్రసాద్‌గారు అకుంఠిత దీక్షతో ఈ ఆరాధనోత్సవాలను సమున్నత స్థాయిలో నిర్వహించడం సింహపురీయుల అదృష్టంగా భావించవచ్చు.


"ఇలను ఖిలము కాకుండునది కృతియ గాన".. అనే విషయాన్ని స్మృతిపథంలో మెదిలిన శ్రీ బాలసుబ్రహ్మణ్యంగారు తమ తండ్రిగారి కీర్తిమూర్తిని శాశ్వతపరచాలనే మహాసంకల్పంతో కస్తూరిబా కళాక్షేత్రంలో శ్రీ సాంబమూర్తిగారి విగ్రహాన్ని ప్రతిష్టింపజేయడం వారి పితృభక్తికి తార్కాణం. అందులకు సింహపురిలోని మనువంశీయులందరు సమధికోత్సాహంతో తమ గురుపీఠానికి సంపూర్ణ సహాయ సహకారాలను అందించడం సాంబమూర్తిగారి పట్ల వారికున్న అపార గౌరవానికి నిలువెత్తు సాక్ష్యం. మహనీయులైన శ్రీ పండితారాధ్యుల సాంబమూర్తిగారి విగ్రహాన్ని ప్రతిష్టించి నెల్లూరుకు నిండుగౌరవాన్ని తెస్తున్న వారందరికీ ఈ సందర్భంగా నమస్సుమాంజలులు సమర్పిస్తున్నాను.

## కోర్టు ప్రాంగణంలో కాన్ఫరెన్స్ హాలు

నెల్లూరుజిల్లా కోర్టు ప్రాంగణంలోని భవనంలో జిల్లా న్యాయమూర్తుల సమావేశం కోసం నూతనంగా నిర్మించిన కాన్ఫరెన్స్‌హాల్‌ను తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాల హైకోర్టు జడ్జి, జిల్లా పోర్టుపోలియో జడ్జి భట్ గత నెల 26న ప్రారంభించారు. జిల్లా ప్రధానన్యాయమూర్తి కనక దుర్గారావు, అదనపు జిల్లా జడ్జిలు, ప్రిన్సిపల్ సీనియర్ సివిల్ జడ్జిలు, జూనియర్ సివిల్ జడ్జీలు పాల్గొన్నారు.

## చీట్లాట గ్యాంగ్ అరెస్ట్

నెల్లూరు నగరం నడిబొడ్డులో ఉండే కాపువీధి ప్రక్కన దేవిరెడ్డివారి వీధిలోని ఓ ఇంటిలో చీట్లాట ఆడుతున్న గ్యాంగ్‌ను ఆదివారం రాత్రి పోలీసులు దాడి చేసి పట్టుకున్నారు. వివరాల్లోకి వెళితే దేవిరెడ్డివారి వీధిలోని ఓ భవనంలోని మూడవ అంతస్తులో గత కొంతకాలంగా చీట్లాట జరుగుతోంది. దీనిపై సమాచారం అందుకున్న మూడవనగర సిఐ జి.రామారావు, ఎస్సై నాగభూషణం తమ సిబ్బందితో కలిసి దాడి చేసి చీట్లాట ఆడుతున్న 13మందిని అరెస్టు చేసి వారి నుంచి రూ.55వేలు నగదును స్వాధీనం చేసుకున్నారు. నిందితులపై కేసు నమోదు చేశారు.











సెప్టెంబర్ 30వ తేదీన నెల్లూరు 6వ డివిజన్‌లోని సాలెవీధిలో డ్రైనేజీ పనులకు శంకుస్థాపన చేస్తున్న నెల్లూరు నగర ఎమ్మెల్యే పి.అనిల్‌కుమార్‌యాదవ్, డిప్యూటీ మేయర్ ఎం.ద్వారకానాథ్, రూప్‌కుమార్‌య యాదవ్ తదితరులు

# పినాకిని గాంధీ ఆశ్రమం ఆధ్వర్యంలో చిత్రలేఖన పోటీలు



గాంధీ జయంతిని పురస్కరించుకుని పల్లెపాడులో వున్న పినాకినీ గాంధీ ఆశ్రమం, గ్రేట్‌వే–అమెరికా, గ్రేట్ వే –ఇండియా సంయుక్తంగా, ప్రముఖ గజల్ గాయకులు శ్రీనివాస్ ఆధ్వర్యంలో నెల్లూరులోని నెపస్మా అసోసియేషన్ సభ్యులైన 70 పాఠశాలల్లో 1400 మంది విద్యార్థులకు గత శనివారం చిత్రలేఖన పోటీలు నిర్వహించినట్లు జిల్లా ప్రైవేట్ స్కూల్స్ అసోసియేషన్ (నెపస్మా) అధ్యక్షులు మైథిలి మనోహర్‌రెడ్డి తెలియజేశారు. ఈ పోటీలను నేతాజి పైలట్ స్కూల్‌లో ప్రారంభించిన గాంధీ ఆశ్రమ కన్వీనర్ జి. కృష్ణారెడ్డి మాట్లాడుతూ, అక్టోబర్ 2వ తేదీన గాంధీ ఆశ్రమంలో ప్రభుత్వ, ప్రైవేట్ పాఠశాలల విద్యార్థులు సుమారు 15 వందలమంది చిత్రలేఖన పోటీల్లో పాల్గొననున్నారని తెలిపారు. ఆ రోజున గజల్ శ్రీనివాస్ గానం వుంటుందన్నారు. చిత్రలేఖన పోటీల్లో విజేతలైన విద్యార్థులకు బహుమతులు అందజేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో ఎం.వి. సుబ్బారెడ్డి, ఏవిఎస్ సుబ్రహ్మణ్యం, గూడూరు లక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

# తప్పని గురి

## పిఎస్‌ఎల్‌వి-సి30 సక్సెస్



పిఎస్‌ఎల్‌వి సీరీస్... భారత అంతరిక్ష పరిశోధనా సంస్థ ఇస్రో నమ్మకానికి అమ్మలాంటిది. ఇస్రో తనపై పెట్టుకున్న ఆశలను, ఆకాంక్షలను నెరవేర్చడంలో పిఎస్‌ఎల్‌వి ఎప్పుడూ విఫలం కాలేదు. ఈ రాకెట్ మరోసారి తన విశ్వసనీయతను చాటుకుంది. ఇస్రో తనపై వుంచిన నమ్మకాన్ని మరింత పెంచుకుంది.


నెల్లూరుజిల్లా శ్రీహరికోటలోని సతీష్‌ధావన్ అంతరిక్ష ప్రయోగ కేంద్రం (షార్ సెంటర్) నుండి సెప్టెంబర్ 28వ తేదీన జరిపిన పిఎస్‌ఎల్‌వి–సి30 ప్రయోగం విజయవంతమైంది. ఇస్రోకు పిఎస్‌ఎల్‌వి ప్రయోగాలు శెనగలు తిని చేతులు కడుక్కున్నంత సులభంగా మారాయి. పిఎస్‌ఎల్‌వి సిరీస్‌లో రాకెట్ ప్రయోగమంటే ఆందోళన చెందాల్సిన అవసరమే లేకుండాపోయింది. సోమవారం ఉదయం 10గంటలకు నింగిని చీల్చుకుంటూ నిప్పులు చిమ్ముకుంటూ దూసుకుపోయింది పిఎస్‌ఎల్‌వి–సి30. నక్షత్రాలు, ఖగోళ పరిశోధనల కోసం భారత్ రూపొందించిన ఆస్ట్రోశాట్ ఉపగ్రహాన్ని నిర్ణీత వ్యవధిలో నిర్ణీత కక్ష్యలో ప్రవేశపెట్టింది. దీని బరువు 1513 కిలోలు. దీంతోపాటు అమెరికాలోని స్పైర్ గ్లోబల్ సంస్థకు చెందిన నాలుగు ఏకరూప లెమూర్ నానో ఉపగ్రహాలను, ఇండోనేషియాకు చెందిన లపన్–ఎ2 ఉపగ్రహాన్ని, కెనడాకు చెందిన ఎన్‌ఎల్‌ఎస్–14 ఉపగ్రహాలను కక్ష్యలో ప్రవేశపెట్టింది. పిఎస్‌ఎల్‌వి సిరీస్‌లో ఇది 31వ ప్రయోగం కాగా, ఈ ప్రయోగంతో ఈ రాకెట్ ద్వారా 84ఉపగ్రహాలను ఇస్రో నిర్ణీత కక్ష్యలో ప్రవేశపెట్టినట్లయ్యింది. వీటిలో 51ఉపగ్రహాలు విదేశాలకు చెందినవి కావడం విస్తరిస్తున్న ఇస్రో అంతర్జాతీయ వాణిజ్యానికి అద్దం పడుతుంది. ప్రపంచ అగ్రరాజ్యం అమెరికా మన అంతరిక్ష పరిశోధన సంస్థపై పెట్టుకున్న నమ్మకాన్ని ఈ ప్రయోగంతో నిలబెట్టుకున్నాం. అమెరికా ఉపగ్రహాలను ఇస్రో ప్రయోగించడం ఇదే మొదటిసారి.


ఖగోళ పరిశోధనల కోసం భారత్ తొలిసారిగా ప్రయోగించిన ఉపగ్రహాన్ని తక్కువ ఖర్చుతోనే రూపొందించడం విశేషం. దీనికి 178కోట్లు ఖర్చుపెట్టారు. అంగారక గ్రహం మీదకు పంపిన 'మామ్' ఉపగ్రహ తయారీకి కూడా ఇస్రో 450 కోట్లు మాత్రమే ఖర్చు చేసి ప్రపంచాన్ని ఆశ్చర్యంలో ముంచెత్తింది.

**వాణిజ్యంలో ముందడుగు:** గత 23ఏళ్లలో 51 విదేశీ ఉపగ్రహాలను కక్ష్యలోకి పంపడం ద్వారానైతేనేమీ, ట్రాన్స్‌పాండర్లను ప్రైవేట్ కంపెనీలకు విక్రయించడం ద్వారానైతేనేమీ ఇస్రో నెలకొల్పిన వాణిజ్య సంస్థ యాంత్రిక్స్‌కు ఇంతవరకు 4,408కోట్ల రాబడి వచ్చింది. సొంతంగా ఉపగ్రహ ప్రయోగ వేదికలు లేని దేశాలు తమ ఉపగ్రహాల ప్రయోగానికి ఇస్రోను ఆశ్రయిస్తున్నాయి. దీనికి కారణం తక్కువ ఖర్చుతో ఇస్రో ఉపగ్రహాలను కక్ష్యలోకి చేరుస్తుండడమే. విదేశీ ఉపగ్రహాల ప్రయోగాలకు గాను యాంత్రిక్స్‌కు రూపాయి పెట్టుబడికి 2రూపాయల ఆదాయం లభిస్తుంది. ఇటీవలకాలంలో ఇస్రో ప్రయోగాల జోరును కూడా పెంచింది. చైనా, అమెరికాలను దాటి అంతరిక్ష వాణిజ్యంలో ఇస్రో అగ్రగామి కాబోతోంది.









శ్రీ శ్రీపతి పండితారాధ్యుల సాంబమూర్తిగారి విగ్రహ ప్రతిష్ఠాపన అక్టోబర్ 3న జరుగనుంది. హరికథాగానంతో దక్షిణభారత దేశంలోనే అపూర్వమైన ఖ్యాతిని సాధించి, నవరసభరితమైన నటనా చాతుర్యంతో పౌరాణిక రంగస్థల రంగంలో విలక్షణమైన నటునిగా, విశిష్టమైన దర్శకునిగా అద్వితీయమైన కీర్తిని సంపాదించి..భిక్షాటనాపూర్వక శ్రీ త్యాగరాజ సంస్మరణోత్సవాలకు ఆద్యునిగా ప్రఖ్యాతిని గడించి, నెల్లూరును మరో తిరువయ్యార్‌ను చేసి, శ్రీ త్యాగరాజ సంకీర్తనామృతగానాన్ని అందరికీ పంచి..అపర త్యాగయ్యగా పేరుగాంచి..సింహపురి సీమకే గర్వకారణంగా నిలచిన భగవద్భక్తుడు..హరికథాసార్వభౌముడు.. శ్రీ త్యాగరాజస్వామి సంకీర్తనల గానంతో అనునిత్యం పులకించి..పరవశించి తరించిపోయిన శ్రీ త్యాగరాజ భిక్షువు..శ్రీ శ్రీపతి పండితారాధ్యుల సాంబమూర్తిగారు. ఆ మహనీయుని కీర్తిమూర్తికి..ఆయన విగ్రహానికి నేడు ఆవిష్కరణ. ఇది సింహపురి సీమకే పండుగ..సంగీతాభిమానులు, సారస్వతాభిమానులందరికీ కన్నుల పండుగ.

- అక్టోబర్ 3న సాంబమూర్తిగారి విగ్రహావిష్కరణ
- ఎస్పీ బాలు, వెంకయ్య, కమల్‌హాసన్, కె.విశ్వనాథ్ రాక

# అపర త్యాగయ్య.. మన సాంబయ్య

## సాంబమూర్తిగారంటే ఎవరూ?..

'బంటు రీతి కొలువియ్యవయ్య రామా'..అంటూ ఆర్తిగా ఆ రామభద్రుని వేడుకుంటూ, జోలె పట్టుకుని భిక్షాటన చేస్తూ..వీధివీధినీ తమ కమ్మని కంఠస్వరంతో భక్తిభావసంభరితం చేస్తూ, కొంతకాలం క్రితం అందరి వద్దకూ వచ్చి భిక్ష స్వీకరించిన ఆ ధీరగంభీర స్వరూపుడు గుర్తుకొచ్చారా!..ఆ ధవళవస్త్ర ధారి..ఎవరో కాదు...శ్రీ త్యాగరాజ భిక్షువు..ఆయనే మన సాంబమూర్తిగారు. గుండె నిండుగా పొంగిపొరలే రామభక్తితో.. శ్రీ త్యాగరాజస్వామి సంకీర్తనలను పరవశంతో పాడుకుంటూ, ఎల్లవేళలా ఆ శ్రీ'హరిదాసు'నిగా జీవించిన పరమభక్తుడాయన. సంగీతరంగంలో ఎనలేని ఖ్యాతినిగన్న ఎందరో మహాను భావులను నెల్లూరుకు రప్పించి, శ్రీ త్యాగరాజస్వామివారి సంకీర్తనల గానంతో ఈ సీమను పులకింపజేసి, ఆ మహాసంగీతజ్ఞుల సంగీతామృతధారలను నెల్లూరుపై చిలకరించి.. నెల్లూరును మరో తిరువయ్యార్‌గా చేసిన మహనీయులాయన. అంతేకాదు, తన అద్వితీయమైన హరికథాగానంతో భగవత్తత్వాన్ని లోకానికి చాటిన హరికథా గానకళా కోవిదుడు. భగవత్తత్వాన్నీ-మానవీయతనీ రంగరించి.. పదికాలాల పాటు అందరూ ఆనందించే సంగీతపు దివ్యౌషధాన్ని అందరికీ పంచిన భాగవతార్ ఆయన. లోక కల్యాణమే ఆయన ధ్యేయం. మానవీయతే ఆయన ఆశయం. అచంచలమైన భగవద్భక్తికి ఆయనో ప్రతీక.. నెల్లూరుకు ఆయనో కీర్తిపతాక. ఆయనే శ్రీ శ్రీపతి పండితారాధ్యుల సాంబమూర్తిగారు.



శ్రీ త్యాగరాజస్వామి ఉత్సవాల నిర్వహణకు భిక్షాటనకు బయలుదేరే ముందు దేవుడికి పూజ చేసి నమస్కరిస్తున్న సాంబమూర్తి - శకుంతలమ్మ గారలు, పక్కన యనమండ్ర వెంకటేశ్వరశాస్త్రి గారు.

### త్యాగరాజ భిక్షువు శ్రీ సాంబమూర్తిగారు :

సంగీత సారస్వతాలకు, సంప్రదాయ కళలకూ పుట్టుగడ్డ అయిన సింహపురి సీమ..ప్రతి ఏటా ధనుర్మాసంలో శ్రీ త్యాగరాజ సంకీర్తనల గానంతో పులకించి పోతోందంటే..అదంతా ఆయన పుణ్యమే. అప్పట్లో శ్రీ సాంబమూర్తిగారు, ఆయన ప్రాణమిత్రుడైన శ్రీ యనమండ్ర వేంకటేశ్వరశాస్త్రిగారు నెల్లూరులో భిక్షాటనాపూర్వక శ్రీ త్యాగరాజ సంస్మరణోత్సవాలను నిర్వహించేందుకు చేసిన కృషి అపూర్వమైనది..అమోఘమైనది. సంకల్పం ఒకరిదైతే, కార్యాచరణ మరొకరిది అన్నట్లుగా వీరిద్దరూ కృష్ణార్జునుల వలె వుంటూ, కర్నాటక సంగీతంలో మహామహులైన గాయనీ గాయకులెందరినో నెల్లూరుకు ఆహ్వానించి ఇక్కడ టౌన్‌హాలు ప్రాంగణంలో త్యాగరాజ ఉత్సవాలను అత్యద్భుతంగా నిర్వహించేవారు. వారి సంకల్పబలంతో నేటికీ గత 50 ఏళ్ళుగా నెల్లూరులో ప్రతి ఏటా శ్రీ త్యాగరాజస్వామి ఆరాధనోత్సవాలు వైభవంగా జరుగుతూనే వున్నాయి. ఇప్పుడు వారిద్దరి వారసులుగా ఈ ఉత్సవాలను శ్రీ ఎస్పీ బాలసుబ్రహ్మణ్యంగారు, శ్రీ యనమండ్ర నాగదేవిప్రసాద్‌గారు తదితరులంతా ఒక కమిటీగా ఏర్పడి ఈ ఉత్సవాలను అందరూ కలసి నిర్విఘ్నంగా నిర్వహిస్తూనే వున్నారు. నెల్లూరులో శ్రీ త్యాగరాజస్వామి ఉత్సవాలు ఇంత ఘనంగా జరిగేందుకు నెల్లూరు ప్రజల ఆశీస్సులు, ప్రముఖులు, సంగీతాభిమానుల దీవెనలు పుష్కలంగా వున్నాయి. ఎంతోమంది భక్తులు తమ సహాయ సహకారాలు అందిస్తూనే వున్నారు. వారి భక్తికీ..సంగీతాభిమానానికీ, సహకారానికీ ఎల్లలే లేవు.

### భగవద్భక్తునిగా.. ఆధ్యాత్మిక గురువుగా :

శ్రీ సాంబమూర్తిగారు ఎంతోమందికి ఆధ్యాత్మిక గురువు. శ్రీపతి పండితారాధ్య పీఠాధిపతి ఆయనే. ప్రత్యేకించి గాండ్ల తెలికుల కులంవారికి ఆయనే గురుపీఠం. వారి కులగురువు శ్రీ సాంబమూర్తిగారే. వారి కోసం మనువంశ చరిత్రను పురాణాల నుంచి సేకరించి, ఒక గ్రంథంగా రచించి ఆ వంశానికి ఒక కరదీపికగా బహూకరించిన గురువు ఆయన. స్కంధ పురాణాన్ని మూలంగా తీసుకుని ఆయన రచించిన 'శ్రీ మనువంశ పురాణము' (వచన కావ్యం) నేటికీ ఈ వంశజుల పూజా మందిరాల్లో నిత్యం పూజలందుకుంటూనే వుందంటే అతిశయోక్తి కాదు. ఇలా.. గ్రంథ రచయితగా, పురాణ పండితునిగా, ఆధ్యాత్మిక గురువుగా, హరికథాగాన కళాకారునిగా, రంగస్థల నటునిగా-దర్శకునిగా, భగవద్భక్తునిగా.. విశేషించి శ్రీ త్యాగరాజస్వామి భిక్షువుగా.. శ్రీ పండితారాధ్యుల సాంబమూర్తిగారు తమ జీవితాన్ని పండించుకున్నారు. భక్తితత్వంతో, మానవతా మార్గాన్ని అనుసరిస్తూ, ప్రజల్లో భక్తిభావాన్ని మరింతగా పెంపొందించేందుకు హరిదాసుగా, త్యాగరాజభిక్షువుగా మారి భగవత్సేవకు తనను తాను అంకితం చేసుకున్నారు. జోలె పట్టి భిక్షాటన చేసి సింహపురికి శ్రీ త్యాగరాజ భక్తి సంగీత సుగంధం పూసి.. అందుకు తాను నిర్ధేశించుకున్న నిర్మలమైన భక్తిబాటలోనే పయనించి, అనుకున్న లక్ష్యాన్ని సాధించి తన జీవితాన్ని ధన్యత గావించుకున్నారు.

### తొలినుంచీ భగవద్భక్తే ప్రాణం :

శ్రీ సాంబమూర్తిగారు పుట్టింది..నాటి పాత నెల్లూరుజిల్లాలోని కందుకూరు గ్రామంలోని (నేటి ప్రకాశం జిల్లా) మాచవరం గ్రామంలో. తల్లి-సుబ్బలక్ష్మమ్మగారు. తండ్రి పేరు - లింగమూర్తిగారు. ఆ పుణ్యదంపతులకు1906లో శ్రీ సాంబ మూర్తిగారు జన్మించారు. లింగమూర్తిగారు శ్రీపతి పండితారాధ్యుల పీఠానికి అధిపతిగా వుండేవారు. వారిది గురుపీఠం. అప్పట్లో తొమ్మిది జిల్లాల్లో గల మనువంశం (దేవగానుగల వంశం) వారికి గురుపీఠం సాంబమూర్తిగారి తండ్రిగారే. ఆయనకు ఆ కాలంలో అనేక ప్రాంతాల్లో శిష్యపరంపర కూడా వుండేది. తొలినుంచి ఆ వంశం వారికి శ్రీపతి పండితారాధ్యుల వంశం వారే 'గురుపీఠం' కనుక, ఆధ్యాత్మిక గురువులైన ఆయన ఎప్పుడూ సమాజానికి మార్గదర్శకులుగా వుండేవారు. శైవారాధనతో, సత్యనిష్ఠాగరిష్టతతో క్రమశిక్షణాయుతమైన..సంప్రదాయబద్ధమైన జీవితాన్ని గడిపేవారు. ఆ మార్గదర్శకత్వమే సాంబమూర్తిగారినీ భక్తిత్రోవన నడిపించింది. అందుకే చిన్నతనం నుంచీ సాంబమూర్తిగారికి భగవద్భక్తే ప్రాణంగా వుండేది. అయితే, దానికితోడు నాటకాలన్నా, హరికథాగానమన్నా మక్కువ ఎక్కువగా వుండేది. శ్రీకాళహస్తిలో సంస్కృత పాఠశాలలో విద్యార్థిగా వున్నప్పుడు ఎన్నో పురాణగ్రంథాలను చదివి ఆకళింపు చేసుకున్నారు. ఆ గ్రంథాల్లోని అంశాల సారాంశాన్ని ఆయనే హరికథలుగా మలుచుకున్నారు. ఆ తర్వాత ఆయన హరికథాగానంలో అందెవేసిన చేయి అయ్యారు. ఆ తర్వాత, అనువంశికంగా వచ్చిన పండితారాధ్యుల పీఠానికి సాంబమూర్తిగారే పీఠాధిపతి అయ్యారు. ఆ తర్వాత కొద్దికాలానికి ఆయన నెల్లూరుకు వచ్చి స్థిరపడ్డారు. ఇక్కడ కూడా తొలుత ఆయన హరికథకులుగానే అందరికీ తెలుసు. అప్పట్లో ఆయన హరికథలు విన్నవారు, వింటే సాంబమూర్తిగారి హరికథలే వినాలని అనేవారు. ఆయనను బాగా తెలిసినవారు, ఆయన హరికథలు విన్నవారు ఎంతోమంది ప్రముఖులు నేటికీ వున్నారు. ఆయన కాళిదాసు, భక్తరామదాసు, నందనార్ తదితర హరికథలు చెప్తే శ్రోతల కళ్ళు చెమ్మగిల్లేవి. కథాకథన దక్షతలో సాంబమూర్తిగారి ప్రతిభ అపారం. అనన్య సామాన్యం. అదేవిధంగా, పౌరాణిక నాటకాల్లోనూ నటునిగా, దర్శకునిగా ఆయన బాగా రాణించారు. ప్రత్యేకించి భక్తరామదాసు వంటి పాత్రలను అమోఘంగా పోషించేవారు. నెల్లూరుకు చెందిన విఖ్యాత రంగస్థల నటుడు, రాష్ట్ర ప్రభుత్వ హంస అవార్డు గ్రహీత శ్రీ పొన్నాల రామసుబ్బారెడ్డిగారికి నాటకరంగంలో గురువు మరెవరో కాదు.. సాక్షాత్తూ శ్రీ సాంబమూర్తిగారే. భక్త రామదాసు వంటి పలు పాత్రాల్లోనూ సాంబమూర్తిగారు నటించి విశిష్ట నటునిగా పేరు గడించారు. ఇలా నాటకాలు వేసినా, హరికథాగానం చేసినా..అందులోని అర్థం పరమార్థం అంతా ఒక్కటే.. ఆ భగవద్భక్తిని లోకానికి చాటడానికే. అదే ఆయనకు లోకంగా..అదే ఆయన ధ్యేయంగా వుండేది.



### శ్రీపతి పండితారాధ్యుల వంశంలో ఉద్భవించిన సంగీత 'మణి':



శ్రీ సాంబమూర్తిగారి సతీమణి శ్రీమతి శకుంతలమ్మగారు భర్త అడుగుజాడల్లోనే నడిచేవారు. శ్రీ త్యాగరాజ ఉత్సవాల నిర్వహణకు వీరు భిక్షాటనకు బయలుదేరే సందర్భంలో తొలి భిక్ష వేసేది కూడా అమృతమూర్తి అయిన శ్రీమతి శకుంతలమ్మగారే. శ్రీ సాంబమూర్తి-శ్రీ శకుంతలమ్మగార్ల గారాల బిడ్డే బాలూగారు. ముద్దుగా 'మణి' అని పిలుచుకునే ఆ బాలూయే..ఆ తర్వాత సంగీతరంగంలో విద్వన్మణిగా ప్రకాశించారు. ఆయనే గాన గంధర్వుడు.. శ్రీ ఎస్పీ బాలసుబ్రహ్మణ్యం గారు. 1946 జూన్ 4 తేదీన ఆయన జన్మించారు. తెలుగుచిత్ర పరిశ్రమకు కొత్త గొంతుకనిచ్చి తెలుగుప్రేక్షకులను ఉర్రూతలూగించిన మహా గాయకుడు శ్రీ బాలసుబ్రహ్మణ్యంగారు. తెలుగుపాటకు ప్రపంచవ్యాప్త ఖ్యాతిని తెచ్చిన పాటల రేడు..బాలూ మనవాడు కావడం ఒక్క సింహపురి సీమకే కాదు తెలుగుజాతికీ.. భరతజాతికే గర్వకారణం. ప్రఖ్యాత హరికథాగానకళాకోవిదుడు, కారణజన్ముడు అయిన శ్రీ సాంబమూర్తిగారు.. శ్రీమతి శకుంతలమ్మగార్ల తనయుడుగా జన్మించడం కూడా బాలూగారి పూర్వ జన్మ సుకృతమే!..ఏ జన్మ బంధమో..ఏ పూర్వజన్మ సుకృతాలో ఇలా ఫలించి.. ఆ వంశం వారికి అఖండ కీర్తిప్రతిష్టలు తెచ్చిపెట్టాయి. ఇదంతా ఆ తల్లిదండ్రుల పూర్వజన్మ సుకృత ఫలమే!...బాలూగారితో పాటు, ఆయన సోదరీమణులు ఎస్పీ శైలజ, వసంత గార్లు కూడా సంగీత ప్రపంచంలో తమకంటూ ఓ స్థానం సాధించుకున్నారంటే ఆ పుణ్యదంపతుల నోముఫలం కాక మరేమిటి?... 'శ్రీపతి పండితారాధ్య' వంశ యశ:చంద్రికలైన వీరంతా..జన్మనిచ్చిన తల్లిదండ్రులకు అఖండమైన ఖ్యాతిని తీసుకురావడమే కాక, నేడు తెలుగు నాటనే కాదు, యావద్భారత దేశంలోనూ, అంతర్జాతీయ స్థాయిలోనూ సంగీతరంగంలో ఒక సమున్నతమైన స్థాయినీ.. చిరస్థాయి కీర్తినీ సముపార్జించుకోవడం ఎంతో గొప్ప విశేషం. వీటన్నింటికీ మూలమూర్తి.. శ్రీ సాంబమూర్తిగారే. అచంచలమైన ఆ దైవభక్తి, ఆయన పూజాఫలమే దీనికి కారణమని వేరే చెప్పనక్కర లేదు.

నిరంతరం భగవంతుని కీర్తించే భక్తిరసప్లావితమైన ఆ కంఠస్వరాన్ని మనం వినలేకపోతామేమోనని కాబోలు.. ఆ కోయిలస్వరాన్ని ఒక వరంగా బాలూకిచ్చి..ఆయన మాత్రం అదే ధీరగంభీర వదనంతో వెళ్ళిపోయారు. వీనులవిందైన తన గాత్రాన్ని తనయుని ద్వారా మనకందిస్తూ..ఆ కంఠస్వరాన్ని మనసారా ఆస్వాదిస్తూ...'మోక్షము గలదా భువిలో.. జీవన్ముక్తులు గాని వారలకు' అని పాడుకుంటూ.. ఆయన తదేక భక్తితో.. ఏ దేవ గంధర్వలోకానికో తరలివెళ్ళిపోయారు.

*ఆ ధన్యజీవికి..ఆ పుణ్యమూర్తికి ఒక విగ్రహం నెలకొల్పి ఆవిష్కరించుకోవడమంటే..మనందరి మనసుల్లో మరోసారి మలిగిపోని భక్తిదీపాన్ని వెలిగించుకోవడమే!. ఇంతకన్నా పుణ్యం మరొకటేముంటుందీ?...ఇది కూడా సాంబమూర్తిగారి సుకృతమేనంటారా?..కానే కాదు..ఇది మనందరి భాగ్యం...మనందరి పూర్వజన్మ సుకృతం!*

అభినందనలు
తెలుగుజాతి మెచ్చిన వ్యక్తి సాంబమూర్తి
యావత్ భారతాన విస్తరించింది వారి అబ్బాయి కీర్తి
శ్రీపతి పండితారాధ్యుల సాంబమూర్తి గారి
విగ్రహావిష్కరణ సందర్భంగా
శ్రీ యస్.పి.బాలసుబ్రహ్మణ్యం గారికి
విగ్రహ ప్రతిష్ఠాపన కమిటీ అధ్యక్షులు, మురళీకృష్ణ సంస్థల వ్యవస్థాపకులు
శ్రీ గ్రోసు గోపాలయ్య గారికి
మా అభినందనలు.
యిట్లం కృష్ణయ్యశెట్టి
ప్రొ॥ వెంకటేశ్వర కోకోనట్స్ ట్రేడర్స్
స్టోన్‌హౌస్‌పేట, నెల్లూరు. సెల్. 9849258555, ఫోన్. 0861-2323564.

శుభాకాంక్షలు
నెల్లూరు మరువలేని మహనీయుడు...
మధుర గాయకుడికి జన్మనిచ్చిన మహానుభావుడు
శ్రీపతి పండితారాధ్యుల సాంబమూర్తి గారి
విగ్రహావిష్కరణ సందర్భంగా
శ్రీ యస్.పి.బాలసుబ్రహ్మణ్యం గారికి
విగ్రహ ప్రతిష్ఠాపన కమిటీ అధ్యక్షులు,
మురళీకృష్ణ సంస్థల వ్యవస్థాపకులు
శ్రీ గ్రోసు గోపాలయ్య గారికి,
మా శుభాకాంక్షలు.
ఎంజాయ్ పొటాటో చిప్స్
టి.శ్రీనివాసులు
కె.వి.కృష్ణయ్య
ఎ.మాధవ్
సెల్. 8897849199

శుభాకాంక్షలు
తన తండ్రి, హరికథాగాన చక్రవర్తి
శ్రీపతి పండితారాధ్యుల సాంబమూర్తి గారి
విగ్రహావిష్కరణ సందర్భంగా విశ్వవిఖ్యాత గాయకులు, గాన గంధర్వుడు
శ్రీ యస్.పి.బాలసుబ్రహ్మణ్యం గారికి
మా హృదయపూర్వక శుభాకాంక్షలు.
వెన్నెలకంటి పి.రాజేంద్రకుమార్
వై.శేషగిరిశం వై.విశ్వనాథం
పి.సత్యనారాయణ దువ్వూరు బెనర్జీ
కె.అనంత్, దర్శి జె.వి.డి.ఎన్.శివకుమార్
శ్రీ విజేత ఆర్ట్స్
వై.కామేశ్వరరావు మెమోరియల్ నాటక పరిషత్
నెల్లూరు.

శుభాకాంక్షలు
యస్.పి.బాలసుబ్రహ్మణ్యం నాన్న గారైన
సాంబమూర్తి గారి విగ్రహావిష్కరణ సందర్భంగా
శ్రీ యస్.పి.బాలసుబ్రహ్మణ్యం గారికి
విగ్రహ ప్రతిష్ఠాపన కమిటీ అధ్యక్షులు,
మురళీకృష్ణ సంస్థల వ్యవస్థాపకులు
శ్రీ గ్రోసు గోపాలయ్య గారికి
మా శుభాకాంక్షలు.
నైజాం వెంకటేశ్వర్లు (బుజ్జి స్వామి)
టిప్‌టాప్ హేర్‌కటింగ్ సెలూన్
మద్రాసుబస్టాండ్ దగ్గర, నెల్లూరు.

శుభాకాంక్షలు
హరికథాగాన కళాకోవిదుడు
శ్రీపతి పండితారాధ్యుల సాంబమూర్తి గారి
విగ్రహావిష్కరణ సందర్భంగా
ఆయన తనయుడు, గానగంధర్వుడు
శ్రీ యస్.పి.బాలసుబ్రహ్మణ్యం గారికి,
విగ్రహ ప్రతిష్ఠాపన కమిటీ అధ్యక్షులు, మురళీకృష్ణ సంస్థల వ్యవస్థాపకులు
శ్రీ గ్రోసు గోపాలయ్య గారికి
ఇతర కమిటీ సభ్యులకు
మా శుభాకాంక్షలు.
కె.విష్ణువర్ధన్‌రెడ్డి
నెల్లూరు.

శ్రీరస్తు.. శుభమస్తు...!



నెల్లూరుజిల్లా కళా రంగం, సాహితీ రంగం గర్వించే స్థాయిలో ఓ మహానుభావుడి విగ్రహాన్ని
నెల్లూరులో నెలకొల్పి శ్రీపతి పండితారాధ్యుల సాంబమూర్తి గారిని
భావితరాలకు స్ఫూర్తిదాయకం చేస్తున్న వారి కుమారుడు నెల్లూరీయులు, గానాల బిడ్డ
శ్రీ యస్.పి.బాలసుబ్రహ్మణ్యం గారికి
కళాభివందనాలు.
కళాంజలి అనంత్
కళాంజలి సాంస్కృతిక సంస్థ
లౌలీ ఈవెంట్స్
పి.విష్ణువర్ధన్‌రెడ్డి
లక్ష్మీప్రసన్న
క్లాసిక్ గ్రాఫిక్స్
స్టూడియో & వీడియో
లెక్చరర్స్ కాలనీ, మాగుంట లే అవుట్, నెల్లూరు. సెల్. 9440018476

# న్యాయవాదులు మెరుగైన న్యాయసేవలందించాలి

**- హైకోర్టు జడ్జి జస్టిస్ ఎస్‌వి భట్**



న్యాయవాదులు మెరుగైన న్యాయసేవలందించాలని హైకోర్ట్ జడ్జి జస్టిస్ ఎస్వీ భట్ పేర్కొన్నారు. కావలి పట్టణంలో అన్ని వసతులతో కూడిన కోర్టు నూతన భవన సముదాయాన్ని ఆయన ఇటీవల ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, 6.9 కోట్ల రూపాయల వ్యయంతో నిర్మించిన ప్రిన్సిపల్ జూనియర్ సివిల్‌కోర్టు, అడిషనల్ ఫస్ట్ క్లాస్ మెజిస్ట్రేట్ కోర్టులను ప్రారంభించడం ఎంతో సంతోషంగా వుందన్నారు. ఈ సందర్భంగా నూతన న్యాయవాదులకు న్యాయపుస్తకాలను అందజేశారు. పంచాయతీరాజ్ అధికారులు, కాంట్రాక్టర్‌లు మంచి నాణ్యతతో కూడిన భవనాన్ని నిర్మించినందుకు అభినందించారు. బాధితులకు సత్వర న్యాయం జరిగేలా చూడాలన్నారు. జిల్లా జడ్జి కనకదుర్గారావు, హైదరాబాద్ బార్ అసోసియేషన్ సభ్యులు బ్రహ్మారెడ్డి, కావలి బార్ అసోసియేషన్ సభ్యులు ఎస్ఎక్స్ కెనడీ, ఆర్అండ్‌బి ఇఇ రామకృష్ణ, సీనియర్ సివిల్‌జడ్జి ఎస్.శాంతి, జూనియర్ సివిల్‌జడ్జి ఇ. ప్రసూన, అడిషనల్ జుడిషియల్ ఫస్ట్‌క్లాస్ మెజిస్ట్రేట్ కె.వి రామకృష్ణలతో పాటు, పలువురు న్యాయమూర్తులు, న్యాయవాదులు పాల్గొన్నారు.




# నిరంతర అప్రమత్తతతోనే గుండె పదిలం

**- డాక్టర్ సి. శ్రీనివాసరాజు**



గుండెపోటు వచ్చిన మొదటి గంటలోపు ఆసుపత్రికి తీసుకువెళ్ళగలిగితే వారి ప్రాణాలను కాపాడేందుకు ఎక్కువ అవకాశం వుంటుందని, గుండెనొప్పి వచ్చినప్పుడు వెంటనే స్పందించకుండా ఆ విషయం నిర్లక్ష్యం చేస్తే ఆ హృద్రోగి ప్రాణానికి ముప్పు వాటిల్లే అవకాశం ఎంతైనా వుందని నెల్లూరులోని కిమ్స్ (బొల్లినేని) ఆసుపత్రికి చెందిన ప్రముఖ గుండె వైద్య నిపుణులు సి.శ్రీనివాసరాజు పేర్కొన్నారు. మంగళవారం కావలిలోని ఆర్ఎస్ఆర్ కల్యాణమండపంలో కిమ్స్ సూపర్‌స్పెషాలిటీ హాస్పిటల్ ఆధ్వర్యంలో ప్రపంచ గుండెజబ్బుల దినోత్సవాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న డాక్టర్ శ్రీనివాసరాజు మాట్లాడుతూ, ప్రతిఏటా సెప్టెంబరు 29వ తేదీన గుండెజబ్బుల దినోత్సవాన్ని నిర్వహించుకుంటున్నామని అన్నారు. ప్రపంచంలో గుండె జబ్బుతో సుమారు కోటీ 80 లక్షల మంది ప్రాణాలు కోల్పోతున్నారని, ప్రతి ముగ్గురు మరణాల్లో ఒకరు గుండె జబ్బు కలిగి వున్నారని సర్వేల్లో వెల్లడైనట్లు ఆయన వివరించారు. ఈ సందర్భంగా ఆయన పవర్ పాయింట్ ప్రెజెంటేషన్ ద్వారా గుండెలోని ప్రతి భాగం పనిచేసే విధానంపై, వాటికి వచ్చే జబ్బులపై ప్రజలకు అవగాహన కలిగించారు. ముఖ్యంగా మదుమేహం, బిపి, షుగర్ వ్యాధులు వున్నవారు, మద్యపానం, ధూమపానం వంటి దురలవాట్లు వున్నవారు ఎక్కువగా గుండెజబ్బుల బారిన పడుతున్నారని ఆయన అన్నారు. శరీరానికి వ్యాయామం తప్పనిసరి అని, ఇలా చేయడం వల్ల, అధికంగా తీసుకుంటున్న కాలరీలు కొంతమేరకైనా తగ్గిపోయి వారు వ్యాధిబారిన పడకుండా రక్షించుకోవచ్చన్నారు. ఇతర దేశాలతో పోలిస్తే భారతదేశంలో గుండెజబ్బుల కేసులు ఎక్కువగా నమోదవుతున్నాయని, కనుక గుండెజబ్బులున్నవారు ప్రతిఒక్కరూ ముందు జాగ్రత్తతో ఇసిజి, ఎకో, ట్రెడ్‌మిల్ పరీక్షలు చేయించుకుని తగు జాగ్రత్తలు పాటించాలని ఆయన సూచించారు. ముఖ్యంగా, రాత్రివేళ పడుకున్న రెండు గంటల తరువాత వచ్చే నొప్పిని, వేకువన వచ్చే గుండెనొప్పిని అశ్రద్ధ చేయకూడదని అన్నారు. గుండెజబ్బులున్నవారు ఉప్పు తక్కువగా వాడటం, మత్తుపానీయలకు దూరంగా వుండడం, ధూమపానం మానివేయడం, పండ్లు ఎక్కువగా తీసుకోవడం, క్రమం తప్పకుండా వ్యాయామం చేయడం వంటి సూచనలు తప్పనిసరిగా పాటించాలని ఆయన అన్నారు. అనంతరం, స్థానిక ప్రముఖులు డాక్టర్ శ్రీనివాసరాజును ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ మనోహర్‌బాబు, అమరా వెంకటసుబ్బారావు, శ్రీరాంమాల్యాద్రి, ఆర్యవైశ్యసంఘం జిల్లా ఉపాధ్యక్షులు అనుమాలశెట్టి శివ, టి. శివప్రసాద్, కిమ్స్ పిఆర్‌ఓ నాగరాజు, మరియు పట్టణ ప్రముఖులు, సిబ్బంది పాల్గొన్నారు.




## విజిలెన్స్ దాడులు



కావలి పట్టణంలోని వివిధ రేషన్‌షాపులపై విజిలెన్స్ అధికారులు దాడులు నిర్వహించారు. అక్రమంగా నిర్వహిస్తున్న షాపులపై చర్యలు చేపట్టారు. మంగళవారం పాతూరులోని షాప్ నం.5లో విజిలెన్స్ సిఐ శ్రీనివాసులు, సివిల్ సప్లయిస్ డిటి హరినాథ్‌లు తనిఖీలు చేశారు. ఈ పరిశీలనల్లో అక్కడ 70 బియ్యం బస్తాలు తేడా వున్నట్లు గుర్తించి డీలర్ శ్రీనివాసులుపై, అలాగే షాప్ నం.27లో 90 బియ్యం బస్తాలు తేడా వున్నట్లు గమనించి డీలర్ మంగరాజులపై 6-ఏ కేసు నమోదు చేశారు. ఈ దాడుల సమాచారం తెలుసుకున్న పలువురు డీలర్లు వెంటనే తమ షాప్‌లకు తాళాలు వేసి అందుబాటులో లేకుండా పోయారు. అక్రమంగా నిర్వహిస్తున్న షాప్‌లపై మళ్ళీ దాడులు చేసి చర్యలు తీసుకుంటామని అధికారులు పేర్కొన్నారు.




## పిడుగుపడి ఆవులు మృతి

నెల్లూరు జిల్లా బోగోలు మండలం ఏనుగుల బావి సమీపంలోని జీడిమామిడి తోటల్లో సెప్టెంబర్ 26వ తేదీ తెల్లవారుజామున పిడుగుపడి బిట్రగుంట గ్రామానికి చెందిన పంతంగి వెంకటరమణయ్య, పంది వెంకట్రావ్, పంతంగి వెంకయ్య, పంతంగి చినశేషయ్య, నాశిన కోటేశ్వరరావు, ఉదయగిరి వెంకట్రావ్, పంది చినపెనుగొండయ్య, జంపాని చిరంజీవిలకు చెందిన 8 ఆవులు మృతి చెందాయి. ఒక్కో ఆవు రూ.50 వేలు విలువ చేస్తుందని, ప్రభుత్వం స్పందించి పరిహారం ఇప్పించాలని బాధితులు కోరుతున్నారు.


### అర్హులైనవారు

## ఉచిత గ్యాస్ కనెక్షన్ పొందాలి



కావలి నియోజకవర్గంలో అర్హులైన పేద ప్రజలందరూ ఉచితంగా గ్యాస్ కనెక్షన్ సదుపాయాన్ని పొందాలని భారతీయ జనతాపార్టీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు, ప్రకాశం జిల్లా ఇన్‌ఛార్జి, నెల్లూరుజిల్లా మహా సంపర్క్ అభియాన్ ప్రముఖ్ కందుకూరి వెంకటసత్యనారాయణ అన్నారు. స్థానిక శివాజీ సెంటర్‌లో పేదలకు ఉచితంగా గ్యాస్ సిలిండర్లను ఆయన పంపిణీ చేస్తూ, ప్రధాని నరేంద్రమోడీ సూచనల మేరకు కేంద్రప్రభుత్వం ప్రవేశపెట్టిన కార్పొరేట్ సోషల్ రెస్పాన్స్‌బిలిటీ (సిఎస్ఆర్) పథకాన్ని సద్వినియోగపరచుకోవాలన్నారు. అందులో భాగంగా తొలివిడతగా నియోజకవర్గానికి 575 కనెక్షన్లు మంజూరు చేయగా, అందులో కావలి, జలదంకి మండలాలకు చెందిన పేదలు 89 మందికి పంపిణీచేశారు. అదేవిధంగా, మిగిలిన 379 కనెక్షన్లను అల్లూరు మండలంలో అర్హులైనవారికి అందజేశారు. మిగిలిన వారు కూడా సిఎస్ఆర్ పథకం కింద ఉచితంగా గ్యాస్ కనెక్షన్‌ను పొందాలని ఆయన ఈ సందర్భంగా సూచించారు.




ఆహ్వానము
త్యాగరాజ భిక్షువు శ్రీ శ్రీపతి పండితారాధ్యుల సాంబమూర్తి గారి
విగ్రహావిష్కరణ సందర్భంగా ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం మరియు
విగ్రహప్రతిష్ఠాపన కమిటి గౌరవాధ్యక్షులు, "స్వచ్ఛభారత్" బ్రాండ్ అంబాసిడర్
శ్రీ యస్.పి.బాలసుబ్రహ్మణ్యం గారి సంయుక్త ఆధ్వర్యంలో
అక్టోబర్ 03, 2015 శనివారం సా॥ 4.00గం.ల నుండి
15వేల మందితో నెల్లూరు విఆర్‌సి మైదానం నుండి పోలీస్ పరేడ్ గ్రౌండ్ వరకు
స్వచ్ఛ భారత్
స్వచ్ఛ భారత్
అవగాహన ర్యాలీ
పాడుతా తీయగా గాయనీగాయకులచే సా॥ 5.00 గంటలకు పోలీసు పరేడ్ గ్రౌండ్‌లో
స్వచ్ఛ సంగీతం
ఈ కార్యక్రమంలో...
కేంద్ర మంత్రివర్యులు
శ్రీ యం. వెంకయ్యనాయుడు గారు
రాష్ట్ర మంత్రివర్యులు
శ్రీ పి.నారాయణ గారు
'పద్మభూషణ్' బిరుదాంకితులు
శ్రీ యస్.పి.బాలసుబ్రహ్మణ్యం గారు
'పద్మభూషణ్' బిరుదాంకితులు
శ్రీ కమల్‌హాసన్ గారు
కళాతపస్వి, 'పద్మశ్రీ' బిరుదాంకితులు
శ్రీ కె.విశ్వనాథ్ గారు
నెల్లూరుజిల్లా కలెక్టర్
శ్రీమతి యం.జానకి గారు
మరియు పలువురు రాజకీయ సినీప్రముఖులు పాల్గొంటారు.
"త్యాగరాజ భిక్షువు", "హరికథా గానకంఠీరవ"
శ్రీపతి పండితారాధ్యుల సాంబమూర్తి గారి
విగ్రహావిష్కరణ మహోత్సవాన్ని పురస్కరించుకుని
మధురగాన కళానిధి, కథాగాన కళాకోవిద
హరికథాసామ్రాజ్య సార్వభౌమ,
ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వంచే హంస పురస్కార గ్రహీత
శ్రీ కోట సచ్చిదానంద శాస్త్రి గారిచే
సాంబమూర్తి గారికి అత్యంత ప్రీతిపాత్రమైన
హరికథా గానం
తే. 4.10.2015ది ఆదివారం, సాయంత్రం గం.6.30 నిముషాల నుండి
నెల్లూరు పురమందిరం(టౌన్‌హాలు)లో జరుగును.
అందరూ ఆహ్వానితులే

శ్రీను గల్పిక

# ఏపికి సింగపూరే రాజధాని

అది స్నానానికి వాడిన నీటిని సైతం రీసైక్లింగ్ చేసుకుని తాగునీటిగా వాడుకునే సింగపూర్ దేశం, రాష్ట్రం, జిల్లా మరియు నగరం కూడా! ఆ దేశ ప్రధాని లీ.... తన సహచరమంత్రులతో సమావేశమై ఉన్నారు. ప్రధాని ముఖంలో ఏదో ఆందోళన కనిపిస్తోంది. మంత్రి డు పెంగ్ లేచి... ఇప్పుడు సమావేశానికి కారణమేంటని అడిగాడు. ప్రధాని లీ స్పందిస్తూ... మనం ఆ స్వర్ణాంధ్ర ముఖ్యమంత్రి చంద్రబాబుతో అనవసరంగా రాజధాని ఒప్పందం కుదుర్చుకున్నామనిపిస్తోంది. మనం రాజధాని మాస్టర్‌ప్లాన్ ఇచ్చామో లేదో సింగపూర్‌ను మించిన రాజధానిని నిర్మిస్తామంటున్నాడు. మనమిచ్చిన మాస్టర్‌ప్లాన్‌తో మనల్ని మించిన రాజధాని కడితే మన ప్రజల దృష్టిలో మనం చులకనైపోమా, వెర్రి వెంగళప్పలం కామా... అనేదే నా బాధ. అసలే ఆ చంద్రబాబు సూది దూరే సందిస్తే దూలం దూర్చే రకమన్నాడు. వెంటనే ఇంకో మంత్రి తన్నీరు సెల్వం లేచి... అవును సార్, మీరంటుంటే నాకు చంద్రబాబు మీద ఎందుకో సందేహమొస్తుంది. ఈమధ్య ఆంధ్రప్రదేశ్‌కు సింగపూర్ రాజధానినందిస్తానని ఆయన పదేపదే అంటున్నాడు. ఇటీవలకాలంలో హైదరాబాద్‌లో కంటే, విజయవాడలో కంటే కూడా సింగపూర్‌లోనే ఎక్కువగా వుంటున్నాడు. ఏ.పి రాష్ట్ర పరిపాలన కోసం సింగపూర్‌లోనే ఒక క్యాంపు కార్యాలయాన్ని వెదుకుతున్నట్లు తెలిసింది. చివరకు ఆయన ఏం చేయబోతాడంటే సింగపూర్‌లోనే మకాం పెట్టి దీనినే ఏపి రాజధానిగా ప్రకటిస్తాడేమోనని భయంగా వుందని చెప్పాడు. చంద్రబాబుకు పట్టిన సింగపూర్ పిచ్చి వదిలించాలంటే ఏం చేయాలని ప్రధాని లీ అడిగాడు. ఆయనకు సింగపూర్ పిచ్చిని వదిలించడం కాదు, ఆయనను సింగపూరే వదిలేలా చేయాలి, దీనికి బెస్ట్ ఆప్షన్ హైదరాబాద్‌లో జరిగినట్లుగా 'ఓటు-నోటు' లాంటి కేసును ఇక్కడ కూడా సృష్టించి ఆయనను ఇరికిస్తే సరి అని సలహా ఇచ్చాడు మంత్రి చువాంగ్. ప్రధాని లీ వెంటనే దానికి ఓకే అని చెప్పాడు.

★★★★★

హైదరాబాద్‌లో హైటెక్‌రత్న చంద్రబాబు నివాసం. చంద్రబాబుతో పాటు మంత్రులు పి.నారాయణ, దేవినేని ఉమామహేశ్వరరావు, పత్తిపాటి పుల్లారావు, అచ్చెన్నాయుడు, పల్లె రఘునాథరెడ్డి, బొజ్జల గోపాలకృష్ణారెడ్డి, నిమ్మకాయల చినరాజప్ప, యనమల రామకృష్ణుడు, ఎంపీలు సుజనా చౌదరి, సీఎం రమేష్, జేసీ దివాకర్‌రెడ్డిలు ఉన్నారు. పత్తిపాటి పుల్లారావు వుండి... సార్, ప్రత్యేకహోదా మీద ఆ జగన్ నిరాహారదీక్షకు కూర్చుంటున్నాడు, ఎలాగైనా ఆపాలన్నాడు. అది విన్న జె.సి.దివాకర్‌రెడ్డి... మీ అందరికీ తలకాయలున్నాయా లేవా...? జగన్ దీక్ష చేస్తే హీరో అవుతాడు, దీక్ష మానేస్తే జీరో అవుతాడు. ఈ చిన్న లాజిక్‌ను మీరు ఎలా మిస్సవుతున్నారని 'అతడు' సినిమాలో ప్రకాష్‌రాజ్ లెవల్లో అడిగాడు. ఈ లాజిక్‌లతో మాకెందుకు... జగన్ దీక్ష చేయకుండా అడ్డుకోవడమే మా టార్గెట్ అని చంద్రబాబు అప్పటికప్పుడు డిజిపి జె.రాముడుకు ఫోన్ చేశారు. చూడు డిజిపి... నిరాహారదీక్ష చేయడమంటే ఆత్మహత్యకు ప్రయత్నించడమే... ఆ జగన్ ఆత్మహత్యకు ప్రయత్నం చేస్తున్నాడు. అదీగాక ప్రశాంతంగా నిరాహారదీక్ష చేస్తూ శాంతిభద్రతలకు భంగం కలిగించాలని చూస్తున్నాడు. కాబట్టి ఆయన దీక్ష చేయకుండా అడ్డుకోండి సార్ అని చెప్పాడు. అది విన్న జె.సి.దివాకర్‌రెడ్డి వెంటనే తన సెల్‌ఫోన్ తీసి జగన్‌కు ఫోన్ చేశాడు. ఆయన ఫోన్ ఎత్తగానే... ఓబ్బి జగన్... నీకు నిరాహారదీక్ష చేసే పని లేదు... శుభ్రంగా తిని పడుకో... దీక్ష చేస్తే వచ్చే పాపులారిటీకంటే మీ దీక్షను ఆపి ఎక్కువ పాపులారిటీని మావాళ్లే ఇస్తున్నారు. వీళ్ల తెలివితెల్లారా... అంటూ ఫోన్ పెట్టేసాడు. జేసీ మాటలు విన్న చంద్రబాబు ముఖం చిట్లించుకుని.. దారినపోయే ముళ్లకంపను తగిలించుకున్నట్లయ్యింది నా పని అనుకుంటూ... ఇక సింగపూర్ విశేషాలేంటని నారాయణను అడిగాడు. దానికి నారాయణ.. సార్, హైదరాబాద్ నుండి సింగపూర్‌కు డైలీ సర్వీసు నడపబోతున్నాం. మీరు, మన మంత్రులమూ, పిఎస్‌లందరమూ ఉదయాన్నే ఆ ఫ్లైట్‌లో సింగపూర్‌కు వెళతాము, అక్కడే క్యాంప్ ఆఫీసును సిద్ధం చేసాము. సాయంత్రం దాకా పరిపాలనకు సంబంధించిన పనులు చూసుకుంటాము, సాయంత్రం అందరం కలిసి అదే ఫ్లైట్‌లో హైదరాబాద్‌కు వచ్చి ఎవరిళ్లకు వాళ్లం పోతాము. అప్పుడు సింగపూర్ లాంటి రాజధాని కాన్సెప్ట్ పోయి సింగపూరే మన రాజధాని అవుతుంది. కొన్నాళ్లు సింగపూర్‌లో మనం మకాం పెట్టామనుకోండి... ఇప్పటికే తెలుగుదేశంను జాతీయ పార్టీగా ప్రకటించి ఉన్నాము, సింగపూర్‌లో కూడా పార్టీని పెట్టి అంతర్జాతీయ పార్టీగా ప్రకటించవచ్చు. సింగపూర్ లాంటి రాజధాని కట్టే పని లేకుండా సింగపూర్‌నే మనం ఆక్రమించేయవచ్చు... అని చెప్పాడు. మరి రాజధాని కోసం సేకరించిన అమరావతి భూములను ఏం చేద్దామని చంద్రబాబు అడిగాడు. మనమేమన్నా సింగపూర్ లాంటి రాజధానిని నిజంగానే కడదామని అక్కడ భూములు సేకరిం చామా... రాజధాని నిర్మాణానికి కేంద్రం ఇచ్చే నిధులతో నాలుగు రేకుల షెడ్లు కూడా వేసుకోలేము. మన దగ్గర చూస్తేనా ఉన్న నిధులను పుష్కరాలకు, పట్టిసీమకు అని చెప్పి గోదావరిలో తోసేసాము. కాబట్టి రాజధాని పేరుతో వున్న భూములను అమ్ముకుని నిధులు సమీకరిద్దాం. సింగపూర్ రాజధాని ఏదయ్యా అని భూములిచ్చిన రైతులు అడిగితే... అందర్నీ విమానాలలో ఎక్కించి సింగపూర్ చూపించుకుని వద్దాం, రైతులిచ్చిన భూముల విలువతో పోలిస్తే సింగపూర్ ట్రిప్‌కు పెద్ద ఖర్చేమీ కాదని అన్నాడు. నారాయణ మాటలకు ముగ్ధుడైన చంద్రబాబు... నారాయణ, నీలాంటివాడు నాకు 1985 నుండే తోడై వుంటే అలెగ్జాండర్ మాదిరిగా ఈ ప్రపంచాన్నే దున్నేసేవాడినన్నాడు. నారాయణ మనసులో... నీలాంటోడు నాకు తగిలివున్నా ఈవరకే ప్రపంచంలోని అన్ని దేశాల్లో నా విద్యాసంస్థలే వుండేవనుకుంటూ సింగపూర్ బయల్దేరడానికి లేచారు.

## మేషం



అశ్వని, భరణి, కృతిక 1 పాదము

ఉద్యోగులు అప్రమత్తులై మెలగవలసి ఉంటుంది. శుభకార్య ప్రయత్నాలు అనుకూలించగలవు. అవసరాలకు డబ్బు సర్దుబాటైనను ఆర్థికముగా ఇబ్బందులు ఉంటాయి. వ్యాపారం జరిగే తీరు అసంతృప్తి కలిగిస్తుంది. అనుకున్న పనులకు ఆటంకాలు కలుగుతుంటాయి. ఆత్మీయులు మిత్రుల మధ్య ఇబ్బంది పెట్టే ప్రయత్నాలు చేసేవారి పట్ల జాగ్రత్తపడండి.

## వృషభం



కృతిక 2, 3, 4 పాదాలు, రోహిణి, మృగశీర్ష1, 2పాదాలు

దూరప్రయాణాలు, శుభకార్యాలు ఖరారు కాగలవు. వేడుకలు సమావేశాలలో పాల్గొంటారు. సాంకేతిక క్రీడా కళా రంగాల వారికి అభివృద్ధి బాగుంటుంది. వృత్తి వ్యాపార జీవనం కలవారికి మంచి అభివృద్ధి, రాబడి ఉంటుంది. ఖర్చులు స్వల్పంగా పెరిగినా ఇబ్బంది లేదు. అనుకున్న పనులను పట్టుదలతో జరుపుకొంటారు. నూతన వస్తు వస్త్రాభరణాలు సమకూరుతాయి.

## మిధునం



మృగశీర్ష 3,4 పాదాలు, ఆర్ధ, పునర్వసు 1, 2, 3పాదాలు

ఉద్యోగులు పబ్లిక్‌తో అధికారులతో ఇబ్బందులు పడకుండా మెలగండి. పొగడ్తలు ప్రలోభాలకు దూరంగా మెలగడం మంచిది. బాంధవ్యాలు గట్టిపడతాయి. ఖర్చులు పెరుగుదల భారమనిపించదు. కొత్త పథకాలతో వ్యాపారాల పెరుగుదలకు కృషి చేస్తారు. క్షేమ సమాచారాలు, శుభవార్తలు బంధువుల నుండి తెలిసికొంటారు. అనుకున్న పనులు పద్ధతిగా పూర్తి చేస్తారు.

## కర్కాటకం



పునర్వసు 4 పాదం, పుష్య, ఆశ్లేష

స్థిరాస్తుల లావాదేవీలకు మార్గాలు వెదుకుతారు. ఉద్యోగులకు పని వత్తిడి స్థానమార్పులుండవచ్చును. కుటుంబసౌఖ్యం బాగుంటుంది. ఆదాయ ఖర్చులు ఫర్వాలేదు. వృత్తి వ్యాపారాలలో ఆదాయము సామాన్యం. రావలసిన బాకీలు కొంత చేతికందుతాయి. ఆర్థిక వ్యవహారాలు జాగ్రత్తగా నడపవలసి ఉంటుంది. వివాహాది శుభకార్య ప్రయత్నాలు ఫలించగలవు.

## సింహం



మఖ, పుబ్బ, ఉత్తర 1పాదము

వృత్తి వ్యాపారాలలో అభివృద్ధి ఆదాయం పెరుగుతుంది. సభలు సమావేశాలలో పాల్గొంటారు. ముఖ్యమైన నోటీసులు పత్రాలు అందుకొంటారు. చేపట్టిన పనులను సమర్ధవంతంగా నిర్వహిస్తారు. మీ సలహాలు సూచనలు ఆమోద యోగ్యంగా అందరికి ఉంటాయి. వ్యాపార పెట్టుబడులకు అవకాశాలు దొరుకుతాయి. విద్యార్థులకు ఇతర వ్యాపకాలు పెరిగి విద్యపై శ్రద్ధ తగ్గవచ్చును.

## కన్య



ఉత్తర 2, 3, 4 పాదాలు, హస్త, చిత్త 1, 2 పాదాలు

చేపట్టిన పనులు సరిగా జరగక టెన్షన్ ఎక్కువగా ఉంటుంది. వృత్తి వ్యాపారాలలో స్వల్ప అభివృద్ధి, స్వల్ప లాభాలుంటాయి. ప్రభుత్వ అనుమతులందు ఆలస్యం జరగవచ్చును. వ్యాపార, ఉద్యోగులపై అధికారుల దాడులు, వత్తిడి ఉండవచ్చును. అదనపు ఖర్చులు తప్పని సరిగా ఉంటాయి. బిడ్డలకు విద్యావృద్ధి వివాహ నిర్ణయాలు జరుగగలవు. కోర్టు కేసుల అనుకూలత కలదు.



బ్రహ్మశ్రీ స్వయంపాకుల శ్రీనివాసులు

బాలాజీనగర్, నెల్లూరు

## రాశి - మీ వాసి

తేది. 2.10.2015 నుండి
తేది. 8.10.2015 వరకు

ఈ వారంలో మీనంలో కేతువు, వృషభ మిధున కర్కాటక రాశులలో చంద్రుడు, సింహంలో కుజ గురు శుక్రులు, కన్యలో రవిబుధ రాహువులు, వృశ్చికంలో శని సంచరిస్తారు.

**పంచాంగము:**

తేది 2.10.2015 గాంధీ జయంతి.

మహాలయ పక్షము జరుగుచున్నది.
తేది 5 సోమవారము మధ్యాష్టమి.

**భాద్రపద మాస కృష్ణపక్ష తిథులు**

| | | | |
|---|---|---|---|
| తేది. 2 | శుక్ర | పంచమి | రా॥ గం.10.07వ॥ |
| తేది. 3 | శని | షష్ఠి | రా॥ గం.8.41వ॥ |
| తేది. 4 | ఆది | సప్తమి | రా॥ గం.7.42వ॥ |
| తేది. 5 | సోమ | అష్టమి | రా॥ గం.7.21వ॥ |
| తేది. 6 | మంగళ | నవమి | రా॥ గం.7.09వ॥ |
| తేది. 7 | బుధ | దశమి | రా॥ గం.7.37వ॥ |
| తేది. 8 | గురు | ఏకాదశి | రా॥ గం.8.37వ॥ |

## తుల



చిత్త 3, 4 పాదాలు, స్వాతి, విశాఖ 1, 2, 3 పాదాలు

కోర్టు కేసులు వాయిదా పడవచ్చును. కుటుంబ సభ్యుల మధ్య అవగాహన లోపం వల్ల స్వల్ప విభేదాలుంటాయి. వృత్తి పరంగా అభివృద్ధి ఉంటుంది. ఆదాయం వృద్ధి చెందుతుంది. వ్యాపారవర్గాలకు అవకాశాలు చేజారిపోవచ్చును. వ్యాపార రాబడిపై అసంతృప్తి ఉంటుంది. ఆరోగ్యం బాగుంటుంది. ఉద్యోగులకు అదనపు బాధ్యతలు, స్థానమార్పుంటుంది.

## వృశ్చికం



విశాఖ 4 పాదం, అనూరాధ, జ్యేష్ఠ

వృత్తి వ్యాపారాలలో మంచి వ్యాప్తి, అభివృద్ధి ఉండి ఆదాయం పెరుగుతుంది. పెట్టుబడులు లాభాలనందిస్తాయి. పెద్దలతో పరిచయాలు వ్యాపకాలు పెరుగుతాయి. బంధుమిత్రులకు సహాయ సహకారాలు అందించగలరు. భాగస్వామిక వ్యాపార, ఆర్థిక చర్చలు పురోగతిన సాగుతాయి. కుటుంబ సౌఖ్యం బాగుంటుంది. ముఖ్య పనులందు ఇతరుల సహకారం తీసికొనండి.

## ధనుస్సు



మూల, పూర్వాషాఢ, ఉ.షాఢ 1 పాదము

గృహ వస్తు వాహన రిపేర్లుండగలవు. పిల్లల విద్యా, వివాహ విషయాలపై ఆందోళన ఉంటుంది. వ్యాపారంలో ఇబ్బందులను అధిగమించి రాబడి పెంచుతారు. అనుకున్న పనులు నిదానంగా జరిగి విసుగు కలిగిస్తాయి. అవసరాలకు ఋణం చేయవలసి రావచ్చును. ఆత్మీయుల సలహా మీయందు ప్రభావం చూపుతుంది. ముఖ్య వ్యవహారాలేవైనా జాగ్రత్తగా నిర్వహించండి.

## మకరం



ఉ.షాఢ 2, 3, 4 పాదాలు, శ్రవణ, ధనిష్ఠ 1, 2 పాదాలు

సోదరులతో అభిప్రాయభేదాలు రాకుండా చూచుకొనండి. మొగమాటాలకు విలాసాలకు ఖర్చులు పెరుగుతాయి. ఆర్థికాభివృద్ధికి చేసే ప్రయత్నాలు ప్రోత్సాహకరంగా ఉంటాయి. స్థిరాస్తుల వ్యవహారాలు పరిష్కారానికి వస్తాయి. ప్రభుత్వ అనుమతులు ఆలస్యం కాగలవు. ఉద్యోగులు ఉద్యోగులు విధి నిర్వహణలో జాగ్రత్తగా మెలగండి. విద్యార్థులకు విద్యపై శ్రద్ధ అవసరం.

## కుంభం



ధనిష్ఠ 3, 4 పాదాలు, శతభిష, పూ.భాద్ర 1,2,3 పాదాలు.

స్థిరాస్తుల వ్యవహారాలు, రావలసిన బాకీలు వాయిదా పడతాయి. బంధువర్గం వల్ల స్వల్ప సమస్యలుండవచ్చును. సొంత పనులు వ్యవహారాలలో ముందు జాగ్రత్త చూపండి. వ్యాపార వర్గాలకు ఆర్థిక ఇబ్బందులుండవచ్చును. వృత్తిపరంగా రాబడి బాగుంటుంది. ఈ రాశి వారికి ఆదాయ వ్యయాలు సరిపోతుంటాయి. విద్యా ప్రగతి బాగుంటుంది.

## మీనం



పూర్వాభాద్ర 4 పాదం, ఉ.భాద్ర, రేవతి

ప్రముఖులు, పెద్దలతో పరిచయాలుంటాయి. పెట్టుబడులకు అవకాశాలు, షేర్లలో లాభాలుంటాయి. ఉద్యోగులకు పనిభారం, సమావేశాలలో పాల్గొనడం, పర్యటనలుంటాయి. ఆర్థిక స్థితి బాగుండి వృత్తి వ్యాపారాలు ప్రోత్సాహకరంగా ఉండి ఆదాయము పెరుగుతుంది. అనుకున్న పనులు నిదానంగా జరగడం వల్ల టెన్షన్‌గా ఉంటుంది. శుభకార్య ప్రయత్నాలు అనుకూలించగలవు.

# మరణించినా.. జీవించాడు

## - అవయవ దానంతో చిరస్మరణీయుడయ్యాడు





**ఆయన మరణం.. ముగ్గురి జీవితాలకు ఊపిరి పోసింది. మరొకరికి వెలుగుబాటలు వేసింది. కిడ్నీలు, కాలేయం దానంతో ముగ్గురికి పునర్జన్మనిచ్చి, నేత్రదానంతో మరొకరికి ఈ లోకం చూసే వెలుగునిచ్చి..ఆయన మాత్రం శాశ్వతంగా వెళ్ళిపోయారు. అయితే, ఆయన మరణించినా..మరో నలుగురిలో ఆయన బ్రతికే వున్నారు. అవయవదానం చేసి వారి జీవితాలకు ఊపిరి పోశాడు. అవయవదానమంటే సాక్షాత్తూ ప్రాణదానమే. ప్రాణానికి ప్రాణమిచ్చి బతికించుకున్నట్లుగా.. బాధితులకు ఆయన తన అవయవాలు దానం చేసి బతికించాడు. అమూల్యమైన అవయవ దానంతో చిరస్మరణీయుడయ్యాడు. మానవత్వానికి మారుపేరుగా నిలిచిన ఆ వ్యక్తి పేరు..మస్తానయ్య. ఊరు ఈదగాలి. ఇప్పుడు మస్తానయ్య అంటే..వారి తల్లిదండ్రులకు, పుట్టిన వూరికే కాదు..సింహపురి సీమకే గర్వకారణం.**

ఎందరో పుడతారు..మరెందరో మరణిస్తారు. కానీ, జీవితాన్ని సార్ధకం చేసుకునేవారు కొందరే. ఆ కొందరిలో కూడా, తాను మరణించినా తన అవయవాలను దానం చేసి మరికొందరి జీవితాలకు వెలుగునిచ్చేవారు ఎంతో అరుదుగానే వుంటారు. ఆ అరుదైనవారిలో మస్తానయ్య ఒకరు. వెంకటాచలం మండలం లోని ఈదగాలి గ్రామానికి చెందిన అడపాల మస్తానయ్యకు భార్య శాంతి, మైథిలి–నితీష్ అనే ఇద్దరు బిడ్డలు వున్నారు. రెక్కాడితేగానీ డొక్కాడని నిరుపేద కుటుంబం వారిది. ఈ నెల 24వ తేదీన మస్తానయ్య తన కుమార్తె మైథిలిప్రియతో కలసి మోటార్‌సైకిల్‌పై వస్తుండగా మార్గమధ్యంలో జరిగిన రోడ్డు ప్రమాదంలో తీవ్రంగా గాయపడి, అపస్మారకస్థితిలోకి వెళ్ళి పోయాడు. కుమార్తెకు స్వల్పంగా గాయాలు తగిలాయి. వీరిని వెంటనే మెరుగైన వైద్యచికిత్సల కోసం నారాయణ ఆసుపత్రికి తీసుకువెళ్ళారు. అక్కడి వైద్యులు మస్తానయ్యను పరిశీలించి, కోమాలోకి వెళ్లిపోయిన మస్తానయ్య బ్రెయిన్ డెడ్ అయిందని నిర్ధారించారు. దీంతో, భార్యాబిడ్డలు శోక సంద్రంలో మునిగి పోయారు. ఆ తర్వాత.. మస్తానయ్య మరణించినా, అతని అవయవాలతో మరికొందరికి ప్రాణం పోయవచ్చని తెలిసి ఆయన కుటుంబసభ్యులు అతని అవయవ దానానికి ముందుకొచ్చారు.

మస్తానయ్య మరణించినా, ప్రాణాపాయంలో వున్న మరికొందరి జీవితాల్లో వెలుగులు నింపేందుకు కుటుంబసభ్యులు ముందుకు రావడం ఎంతైనా అభినందనీయం. తన భర్త అవయవదానానికి ఆయన భార్య శాంతి సమ్మతి తెలియజేయగానే, విజయవాడలోని జీవన్‌ధాన్ సంస్థతో సంప్రదింపులు జరిపి అవయవదానానికి సంబంధించిన వివరాలు తెలియజేశారు. ఆ తర్వాత, ఆ అవయవాలను సేకరిం చేందుకు వైద్యులు మస్తానయ్యను శస్త్రచికిత్సల గదికి తరలించారు. ఈ సందర్భంలో భార్యాబిడ్డలు, బంధువులు, కుటుంబసభ్యు లందరూ మస్తానయ్యను తలచుకుని కన్నీటి పర్యంతమయ్యారు. మస్తానయ్య లేకపోవడంతో, తమకు ఇక దిక్కెవరంటూ ఆ నిరుపేద కుటుంబం విలవిలలాడింది.

### ఓ బాధితునికి పునర్జన్మ ఇచ్చిన మస్తానయ్య :

మస్తానయ్య నుంచి సేకరించిన కిడ్నీని, నారాయణ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న డయాలసిస్ బాధితునికి అమర్చారు. దీంతో ఆ బాధితునికి పునర్జన్మ ఇచ్చినట్లయింది. ఆ తర్వాత, కాలేయాన్ని సేకరించి చెన్నైలోని అపోలో ఆసుపత్రికి తరలించగా, ఒక కిడ్నీని తిరుపతిలోని సిమ్స్ ఆసుపత్రికి తరలించారు. మరో కిడ్నీని నారాయణ ఆసుపత్రిలోని బాధితునికి వినియోగించారు. అదేవిధంగా మస్తానయ్య నేత్రాలను కూడా సేకరించారు. కంటి చూపు కోల్పోయినవారికి వాటిని అమర్చనున్నారు. తాను మరణించినా, అవయవదానంతో మరికొందరి జీవితాల్లో వెలుగులు నింపిన మస్తానయ్య, అందుకు సహకరించిన మస్తానయ్య భార్యాబిడ్డలు, కుటుంబసభ్యులు అందరూ అభినందనీయులే. మానవతా ధృక్పథంతో ఇంతటి మహత్తరమైన కార్యానికి పూనుకుని, తన మరణం ద్వారా..జీవితాన్ని సార్ధకం చేసుకునే ఒక బృహత్తరమైన..మానవీయమైన సందేశాన్ని అందజేసిన మస్తానయ్య..ఏనాటికైనా చిరస్మరణీయుడే!..

# ధన్యజీవి.. శ్రీ సాంబమూర్తిగారు


- 'కళాబంధు' కొండా బలరామిరెడ్డి
విశ్రాంత ప్రిన్సిపాల్, ప్రభుత్వ మహిళా పాలిటెక్నిక్, నెల్లూరు.



శ్రీ శ్రీపతి పండితారాధ్యుల సాంబమూర్తిగారు ధన్యజీవి. వారి సేవలు నెల్లూరీయులకు చిరస్మరణీయం. శ్రీ సాంబ మూర్తిగారు, వారి స్నేహితుడు డాక్టర్ యనమండ్ర వేంకటేశ్వరశాస్త్రిగారు దైవప్రేరణతో 1965లో నెల్లూరులో శ్రీ త్యాగరాజ ఆరాధనోత్సవాలను ప్రారంభించారు. రామ తారక మంత్రాన్ని 96 కోట్లు స్మరించి రామ సాక్షాత్కారాన్ని పొందిన శ్రీ త్యాగయ్య శ్రీ సాంబమూర్తిగారి సద్గురువు. సంప్రదాయసిద్ధంగా నగరసంకీర్తన, ఉంఛవృత్తి, మేళతాళాలతో, బృందంతో..తన ఇంటినుండే వేకువన 4 గంటలకే ప్రారంభించేవారు. సాంబమూర్తిగారి సతీమణి శకుంతలమ్మ ప్రధమ భిక్ష సమర్పించేవారు. నేను, శ్రీ సాంబమూర్తిగారు పక్కపక్క ఇళ్ళలో వుండేవాళ్లం. నాకు వారు పరిచయం. వారంటే నాకు అభిమానం, గౌరవం. ప్రఖ్యాత సంగీతవేత్తలు చెంబై వైద్యనాథ భాగవతార్‌గారు, బాంబే సిస్టర్స్, శ్రీ బాలమురళీకృష్ణ, ఉన్నికృష్ణన్, పట్టమ్మాళ్, నూకల చినసత్యనారాయణ తదితరులు శ్రీ త్యాగరాజ ఉత్సవాల్లో పాల్గొనేవారు. జీర్ణించుకునిపోతూవున్న భారతీయ సంస్కృతి, సంప్రదాయాల పరిరక్షణకు శ్రీ సాంబమూర్తిగారు చేసిన సేవలు అపారం. శ్రీ సాంబమూర్తిగారికి నాటకాలలోనూ, హరికథలలో కూడా మంచి అనుభవం వుంది. వారి సేవలు సదా చిరస్మరణీయం. శ్రీ సాంబమూర్తిగారి జీవితం ధన్యమయం మరియు ఆదర్శనీయం. వారి తనయుడు శ్రీ ఎస్పీ బాలసుబ్రహ్మణ్యంగారు భారతదేశ ముద్దుబిడ్డ.. ప్రపంచ ప్రఖ్యాత గాయకుడు..నెల్లూరికే గాక ఆంధ్రావనికే గర్వకారణం. శ్రీ సాంబమూర్తి గారి తనయ శ్రీమతి ఎస్పీ శైలజ సుప్రసిద్ధ గాయనీమణి. శ్రీ సాంబమూర్తిగారి విగ్రహావిష్కరణ సందర్భంగా ఆయన కీర్తిమూర్తికి నా నమస్సులు.







# ఆర్యవైశ్యుల రాజకీయ రంగంలోనూ ఎదగాలి

## - మంత్రి శిద్ధా



ప్రమాణస్వీకారం చేస్తున్న నూతన సంఘం సభ్యులు

ఆర్యవైశ్యులు కేవలం వ్యాపారాలకే పరిమితం కాకుండా సమాజంలో కీలకమైన రాజకీయ రంగంలోనూ ఎదగాలని రాష్ట్ర రవాణాశాఖమంత్రి శిద్ధా రాఘవరావు అన్నారు. గూడూరు పట్టణంలోని పివిఆర్ కల్యాణ మండపంలో జిల్లా ఆర్యవైశ్య సంఘం రూరల్ అధ్యక్షుడుగా కొండా లక్ష్మీనారాయణ(కాశీ) ప్రమాణ స్వీకారోత్సవం ఆదివారం ఘనంగా జరిగింది. జిల్లా నలుమూలల నుంచే కాకుండా సీమాంధ్ర జిల్లాల ఆర్యవైశ్య నాయకులు, ఆ సంఘ రాష్ట్ర అధ్యక్షులు జయంతి వెంక టేశ్వర్లు, మాజీమంత్రి టిజి వెంకటేష్ విచ్చేశారు. తొలుత జిల్లా ఆర్య వైశ్య సంఘం నాయకుల ఆధ్వర్యాన భారీ మోటార్‌సైకిల్ ర్యాలీ నిర్వహించి ప్రమాణ స్వీకారం మండపానికి వచ్చారు. మంత్రి శిద్ధా రాఘవరావును పూర్ణకుంభంతో స్వాగతించారు. అనంతరం ఏర్పాటు చేసిన సమావేశంలో మంత్రి మాట్లాడుతూ వైశ్యులు రాజకీయాల్లో రాణిస్తే తగిన గుర్తింపు, గౌరవం పొందవచ్చని సూచించారు. మహాత్మాగాంధీ, అమరజీవి పొట్టి శ్రీరాములు, తమిళనాడు గవర్నర్ కొణిజేటి రోశయ్యలను ఆదర్శంగా తీసుకొని చైతన్యం పొంది రాజకీయాల్లోకి రావాలని కోరారు. పార్టీలు ముఖ్యం కాదని, ఐక్యంగా కలసివుంటే ఏ సమస్యనైనా పరిష్కరించుకోవచ్చన్నారు. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు తెలుగుదేశంపార్టీ తరపున రాష్ట్ర వ్యాప్తంగా ఆరు స్థానాలు తమ సామాజిక వర్గానికి కేటాయించి వెన్ను తట్టి ప్రోత్సహించారని తెలిపారు. ఆర్యవైశ్యులకు అన్ని విధాలా న్యాయం చేయడంతో పాటు నామినేటెడ్ పోస్టుల భర్తీలో ప్రాధాన్యత కల్పిస్తామని చెప్పారు.

మాజీమంత్రి టిజి వెంకటేష్ మాట్లాడుతూ సామాజిక సేవలే కాకుండా ఆర్థికంగా వెనుకబడిన వైశ్య కుటుంబాలను ఆదుకునేలా ఆర్యవైశ్య మహాసభ నాయకులు చర్యలు తీసుకోవాలని సూచించారు. ముందుగా జ్యోతిప్రజ్వలన చేసి ఆయన మాట్లాడుతూ చదువుకొనే పేద పిల్లలను దత్తత తీసుకుని ఉన్నత చదువులు చదివిస్తే జీవితాంతం రుణపడి ఉంటారన్నారు. అమరావతిని ఫ్రీజోన్‌గా ప్రకటించాలని, ప్రత్యేక రాయలసీమ, ఉత్తరాంధ్రలకు ప్యాకేజీలను ప్రకటించాలని కోరారు. సమావేశంలో మంత్రి సతీమణి లక్ష్మీ పద్మావతి, రాష్ట్ర ఆర్యవైశ్య సంఘ అధ్యక్షుడు వెంకటేశ్వర్లు, జిల్లా రూరల్ అధ్యక్షుడు కొండా కాశీ, ఇంకా 13జిల్లాలకు చెందిన అధ్యక్షులు భవిష్యత్ ప్రణాళికపై సుదీర్ఘంగా చర్చించారు. ఆర్యవైశ్య నాయకులు, మంత్రి రాఘవరావు చేతుల మీదుగా 10మంది నిరుపేద విద్యార్థులకు రూ.2వేలు చొప్పున ప్రతిభా ఉపకార వేతనాలను పంపిణీ చేశారు. నెల్లూరుజిల్లా రూరల్ ఆర్యవైశ్య సంఘ అధ్యక్షుడిగా కొండా కాశీ, ప్రతినిధులుగా బాబు, సురేంద్రబాబు, గిరి, సునీల్, రత్నయ్య, శ్రీధర్, సత్యనారాయణ, చంద్రమోహన్, సురేంద్రలతో మంత్రి ప్రమాణస్వీకారం చేయించారు. అలాగే యువజన, వాసవీ సేవాదళ్, మహిళా విభాగం ప్రతినిధులు కూడా ప్రమాణం చేశారు. ఈ కార్యక్రమంలో ద్వారకానాథ్, వెంకటశేషయ్య, యానిదిశెట్టి, పోకూరు ఆనందకృష్ణ, సోమిశెట్టి చెంచురామయ్య, జగదీష్, సుబ్రహ్మణ్యం, నాగరాజు ఆయన సతీమణి జ్యోత్స్నలత, సాయికుమార్, సుబ్బరాముడు, వెంకటేశ్వర్లు, వల్లింకొండ వెంకటసుబ్బయ్య, ఆర్యవైశ్య నాయకులు, మహిళా నాయకులు పాల్గొన్నారు.

## గూడూరు డివిజన్ వార్తలు



గూడూరు తహశీల్దార్ కార్యాలయంలో సోమవరాం ప్రజావిజ్ఞప్తుల దినంలో ప్రజల నుండి అర్జీలు స్వీకరిస్తున్న తహశీల్దార్ సి.వెంకటనారాయణమ్మ

# అంతర్‌జిల్లా దొంగల ముఠా అరెస్ట్



సమావేశంలో నిందితుల వివరాలు వెల్లడిస్తున్న డిఎస్పీ బి.శ్రీనివాస్

గూడూరు పట్టణంలోని డిఎస్పీ కార్యాలయంలో ఇటీవల జరిగిన విలేకర్ల సమావేశంలో గూడూరు డిఎస్పీ బాదిపల్లి శ్రీనివాస్ మాట్లాడుతూ జాతీయ రహదారిపై దొంగతనాలు చేస్తూ లారీలు, లారీల టైర్లు, బ్యాటరీల చోరీలకు పాల్పడే అంతర్‌జిల్లా ముఠాను అరెస్టు చేసినట్లు తెలిపారు. నాయుడుపేట, సూళ్లూరుపేట ప్రాంతాల్లో చోరీ చేసిన ముఠా వ్యవహారం గురించి వెల్లడించారు. చిత్తూరుజిల్లా మదనపల్లికి చెందిన నాగసాల శివ, సోపల్లి శ్రీనివాసులు, లారీడ్రైవర్లు మద్యానికి బానిసై విధుల్లో వున్న సమయంలోనూ చిన్నచిన్న దొంగతనాలకు పాల్పడేవారు. ఈ క్రమంలో కర్నాటక రాష్ట్రంలోని కోలార్ ప్రాంతానికి చెందిన అమ్‌జిత్‌తో ముఠాగా ఏర్పడి రెండేళ్లుగా లారీల టైర్లు, బ్యాటరీలు, లారీలు చోరీకి పాల్పడుతున్నారు. ఈ క్రమంలో నాయుడుపేట సిఐ రత్నయ్య గోమతి సెంటర్‌లో ఇద్దరిని అరెస్టు చేసి వారి వద్ద నుంచి రూ.20లక్షల విలువైన లారీని స్వాధీనం చేసుకున్నారు. మరో నిందితుడు అంజాద్ పరారీలో వున్నాడు. నిందుతులను అరెస్టు చేసి కోర్టులో హాజరుపరుస్తున్నట్లు డిఎస్పీ తెలిపారు. కాగా పెళ్ళకూరు మండలం చెంబేడు గ్రామంలో రమణయ్య ఇంటిలోనూ దొంగలు రూ.2లక్షల విలువైన బంగారాన్ని అపహరించగా, దీన్ని బాధితులకు రికవరీ చేసి అప్పగిస్తున్నట్లు చెప్పారు. ఈ కార్యక్రమంలో సిఐ రత్నయ్య, ఎస్ఐ ఆంజనేయరెడ్డి, సిబ్బంది పాల్గొన్నారు.

# వైద్య శిబిరాలు సద్వినియోగం చేసుకోండి

## - చైర్‌పర్సన్ పొనకా దేవసేన



మందులు పంపిణీ చేస్తున్న చైర్‌పర్సన్ దేవసేన

ప్రజలు ఉచిత వైద్య శిబిరాలను సద్వినియోగం చేసుకుని ఆరోగ్యంపై శ్రద్ధ తీసుకోవాలని మున్సిపల్ చైర్‌పర్సన్ పొనకా దేవసేన అన్నారు. గత నెల 26న స్థానిక సిఎస్ఎం పాఠశాలలో నెల్లూరు కిమ్స్ ఆసుపత్రి సహకారంతో వైద్య శిబిరం నిర్వహించారు. అనంతరం గుండె, బిపి, షుగర్ తదితర వ్యాధులకు సంబంధించి 902మందికి వైద్య పరీక్షలు నిర్వహించి ఐదుగురును శస్త్ర చికిత్సకు ఎంపిక చేశారు. ఉచితంగా మందులు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో వైద్యులు తిలక్, బాలనర్సింహన్, పిఆర్వో నీలకంఠం, నవీన్‌జయకుమార్, శ్రీనివాసులు పాల్గొన్నారు.

# రోటరీ స్పోర్ట్స్ యూనీఫారాలు




విద్యార్థులకు క్రీడాదుస్తులను పంపిణీ చేస్తున్న రోటరీక్లబ్ ప్రతినిధులు

గూడూరు పట్టణంలోని అల్లూరు ఆదిశేషారెడ్డి భవనంలో ఇటీవల రోటరీ క్లబ్ ఆధ్వర్యంలో కొండాగుంట జడ్పీ ఉన్నత పాఠశాల క్రీడాకారులకు క్రీడాదుస్తులను రోటరీ క్లబ్ అధ్యక్షుడు ఎస్.వి.అశోక్ చక్రవర్తి తన తల్లి స్వర్గీయ శారదమ్మ జ్ఞాపకార్థం జీడిరెడ్డి, కె.ఎస్.రెడ్డి చేతుల మీదుగా పంపిణీ చేశారు. అలాగే అల్లూరు ఆదిశేషారెడ్డి మరియు దొడ్ల సుబ్బారెడ్డి ఏర్పాటు చేసిన 'దొడ్ల రుక్మిణమ్మ రోటరీ స్కాలర్‌షిప్స్' నిధి నుండి ఐదుమంది ఉన్నత విద్యాభ్యాసం చేస్తున్న విద్యార్థులకు ఉపకార వేతనాలు అందించారు. ఈ సందర్భంగా రోటరీ అధ్యక్షుడు అశోక్ చక్రవర్తి మాట్లాడుతూ దాతలు ఇచ్చే ప్రతి వస్తువును విద్యార్థులు సక్రమంగా సద్వినియోగం చేసుకొని ఉన్నత చదువులు చదివితేనే ప్రయోజనం ఉంటుందన్నారు. ఈ కార్యక్రమంలో రొటేరియన్లు జానకిరామిరెడ్డి, కె.మునిగిరీష్, నాగేంద్రప్రసాద్, కె.సుందరరామిరెడ్డి, కార్యదర్శి మునిరాజా, దశరథరామిరెడ్డి, పిడిజి బొమ్మిరెడ్డి సురేంద్రరెడ్డి, డాక్టర్ సిఆర్‌రెడ్డి, కె.ఎస్.రెడ్డి, మల్లన్న, హరిప్రసాద్, పివి కృష్ణయ్య తదితరులు పాల్గొన్నారు.

# మైథిలిలో కిమ్స్ డాక్టర్లు



మైథిలి హాస్పిటల్‌లో ఓపి రూమ్‌ను ప్రారంభిస్తున్న డాక్టర్ మైథిలి ప్రక్కన యండి రమణబాబు

నెల్లూరు కిమ్స్ హాస్పిటల్(బొల్లినేని) నుండి ప్రతి శనివారం కార్డియాలజిస్టు, కిడ్నీలు, నరాలు, ఇఎన్‌టి మరియు గ్యాస్ట్రిక్ ట్రబుల్ సంబంధించిన ఇద్దరు స్పెషలిస్టు డాక్టర్లు గూడూరు మైథిలి హాస్పిటల్‌కు విచ్చేసి సేవలు అందిస్తారని మైథిలి హాస్పిటల్ యండి రమణబాబు, డాక్టర్ మైథిలి తెలిపారు. ఈ కార్యక్రమంలో కిమ్స్ హాస్పిటల్ పిఆర్‌ఓ ఎన్.నవీన్ జయకుమార్ పాల్గొన్నారు.




# దీక్షను అడ్డుకోవడం పద్ధతి కాదు

## - ఎంపి మేకపాటి



రాష్ట్రానికి ప్రత్యేక హోదా కోసం వైఎస్సార్సీపి నేత జగన్మోహన్‌రెడ్డి దీక్ష చేపడితే, అది శాంతి భద్రతలకు విఘాతం కలిగిస్తుందంటూ సాకులు చూపుతూ ప్రభుత్వం అడ్డుకోవడం మంచిపద్ధతి కాదని ఎంపి మేకపాటి రాజమోహన్‌రెడ్డి అన్నారు.

గత నెల 26న నెల్లూరు దర్గామిట్టలోని తన నివాసంలో ఆయన విలేకరులతో మాట్లాడుతూ, రాష్ట్ర విభజన హేతుబద్ధంగా జరగలేదని, కొత్తగా ఏర్పడిన ఈ రాష్ట్రానికి ప్రత్యేకహోదా ఎంతో అవసరమన్నారు. ప్రత్యేక హోదా సాధించాల్సిన ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు స్వార్ధరాజకీయాలతో ప్రత్యేక ప్యాకేజీని తెరపైకి తీసుకురావడం విడ్డూరమని ఆయన విమర్శించారు. అప్పటి పార్లమెంట్‌లో ప్రధాని, ప్రతిపక్షంలో వున్న బిజెపి అప్పుడు చేసిన వాగ్దానాలను నెరవేర్చాలంటూ జగన్ దీక్షకు పిలుపునిచ్చారని, 67 మంది ఎమ్మెల్యేలున్న ప్రధాన ప్రతిపక్ష పార్టీ నాయకుడు చేపట్టిన దీక్షను లేనిపోని కుంటిసాకులతో అడ్డుకోజూడడం సబబు కాదన్నారు. టిడిపి అనుసరిస్తున్న విధానాలను రాష్ట్ర ప్రజలు గమనిస్తున్నారని, ఇకనైనా ప్రజావ్యతిరేక విధానాలను చంద్రబాబు మానుకోవాలని, చంద్రబాబు పాలనపై ప్రజలు తీవ్ర అసంతృప్తితో వున్నారన్నారు. రైతుల సమస్యలు పట్టించుకోకుండా రైతుల సదస్సులంటూ చంద్రబాబు మభ్యపెడుతున్నారని ఆయన విమర్శించారు. జగన్ దీక్షను ఎవరూ అడ్డుకోలేరని ఆయన ఈ సందర్భంగా స్పష్టం చేశారు.

వైఎస్సార్సీపి జిల్లా అధ్యక్షుడు కాకాణి గోవర్ధన్ రెడ్డి మాట్లాడుతూ, రాష్ట్రానికి ప్రత్యేకహోదా ఇవ్వాలని ప్రతిఒక్కరూ కోరుకుంటున్నారని, హేతుబద్ధంగా జరగని విభజనతో రాష్ట్రం నష్టాల పాలైందని, ఈ కష్టనష్టాలన్నిటినీ అధిగమించేందుకు ప్రత్యేకహోదా ఎంతో అవసరమన్నారు. జగన్ దీక్షను అడ్డుకోవాలని ప్రయత్నించడం చంద్రబాబు చేతగానితనానికి నిదర్శనమని ఆయన ఎద్దేవా చేశారు.

ఈ సమావేశంలో జడ్పీ ఛైర్మెన్ బొమ్మిరెడ్డి రాఘవేంద్రరెడ్డి, ఎమ్మెల్యేలు మేకపాటి గౌతమ్‌రెడ్డి, రామిరెడ్డి ప్రతాప్‌కుమార్‌రెడ్డి, అనిల్‌కుమార్‌యాదవ్, పాశం సునీల్‌కుమార్, కిలివేటి సంజీవయ్యలతో పాటు జిల్లా వైఎస్సార్సీపి యువజన విభాగం అధ్యక్షుడు రూప్‌కుమార్ యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

# వేడుకగా కోటంరెడ్డి జన్మదినం



నెల్లూరురూరల్ ఎమ్మెల్యే కోటంరెడ్డి శ్రీధర్‌రెడ్డి 50వ జన్మదిన వేడుకలను గతనెల 26వతేదీ పలు ప్రాంతాల్లో అభిమానులు ఘనంగా నిర్వహించి సేవా కార్యక్రమాలు చేపట్టారు. వైయస్సార్ కాంగ్రెస్‌పార్టీ నాయకుడు బూడిద పురుషోత్తమ్ యాదవ్, పార్టీ జిల్లా స్టీరింగ్ కమిటి సభ్యుడు నరశింహ ముదిరాజ్ ఆధ్వర్యంలో అయ్యప్పగుడిలో అన్నదానం నిర్వహించారు. పార్టీ నగరాధ్యక్షుడు తాటి వెంకటేశ్వర్లు, కార్పొరేషన్ విప్ బొబ్బల శ్రీనివాసయాదవ్ పాల్గొన్నారు. వైయస్సార్ విద్యార్థి విభాగం ఆధ్వర్యంలో కెవిఆర్ పెట్రోల్ బంకు సమీపంలో ఎమ్మెల్యే కార్యాలయంలో రక్తదాన శిబిరాన్ని నిర్వహించారు. రాజరాజేశ్వరి అమ్మవారి గుడి వద్దనున్న అంధుల పాఠశాలలో కేక్‌ను కట్ చేసి పంచిపెట్టారు. పార్టీ విద్యార్థి విభాగ జిల్లా ప్రధానకార్యదర్శి మదన్‌కుమార్‌రెడ్డి, జయవర్ధన్, జగదీష్, హరికృష్ణారెడ్డి తదితరులు పాల్గొన్నారు.



• 'ఇన్‌స్పైర్'లో

# జాతీయ స్థాయికి డా॥ సి.వి.రామన్ విద్యార్థిని

సెప్టెంబర్ 21, 22, 23తేదీలలో విజయవాడలోని కెబియన్ కాలేజీలో నిర్వహించిన ఇన్‌స్పైర్ రాష్ట్ర స్థాయి వైజ్ఞానిక ప్రదర్శనలలో అన్ని జిల్లాల నుండి మొత్తం 604ప్రాజెక్టులను ప్రదర్శించగా అందులో 31ప్రాజెక్టులను జాతీయ స్థాయికి ఎంపిక చేశారు. ఈ వైజ్ఞానిక ప్రదర్శనలో "ఈస్ బర్నింగ్ ఏన్ ఏక్సప్టబుల్ సొల్యూషన్ ఫర్ వేస్ట్ మేనేజ్‌మెంట్" ప్రాజెక్ట్‌ను ప్రదర్శించిన డా॥ సి.వి.రామన్ స్కూల్ విద్యార్థిని జి.ఉజ్వల, ఢిల్లీలో డిసెంబర్‌లో జరగబోయే జాతీయ స్థాయి వైజ్ఞానిక ప్రదర్శనకు ఎంపికయ్యింది. ఈ సందర్భంగా జిల్లా విద్యాశాఖాధికారి ఆంజనేయులు విద్యార్థిని ఉజ్వలను అభినందించారు.

ఈ సందర్భంగా డా॥ కిషోర్స్ రత్నం జెన్‌నెక్స్ట్ స్కూల్స్ డైరెక్టర్ కృష్ణకిషోర్, వాసంతి కిషోర్‌లు మాట్లాడుతూ పాఠశాలలో సైన్స్ సబ్జెక్ట్‌ను అత్యాధునిక పద్ధతుల్లో బోధించడం వలన ఇది సాధ్యమైందని కొనియాడారు. ఈ కార్యక్రమంలో జనరల్ మేనేజర్ రామమూర్తినాయుడు, ప్రిన్సిపల్స్ బి.సుప్రియారెడ్డి, మేనేజర్ యం.కమల్‌సింగ్, అడ్మినిస్ట్రేటర్ కె.ప్రపూర్ణ, సైన్స్ ఉపాధ్యాయులు స్నేహలత, కామాక్షిభాయ్, ఉపాధ్యాయులు, విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.







# క్రీడలపై చిన్న చూపెందుకు?

## - కాకాణి విమర్శ

క్రీడారంగం అభివృద్ధి పట్ల ప్రభుత్వానికి శ్రద్ధ లేకపోవడం విచారకరమని, హంగు ఆర్భాటాలకు ప్రాధాన్యత ఇచ్చే ప్రభుత్వం ఇలాంటి ముఖ్యమైన రంగాలపై శ్రద్ధ చూపకపోవడం దారుణమని వైఎస్సార్సీపి జిల్లా అధ్యక్షుడు, సర్వేపల్లి ఎమ్మెల్యే కాకాణి గోవర్ధన్‌రెడ్డి విమర్శించారు.

ఆదివారం రాత్రి నెల్లూరులోని ఏసి సుబ్బారెడ్డి క్రీడాప్రాంగణంలో సర్వేపల్లి గ్రిగ్ మెమోరియల్ టోర్నీ విజేతలకు బహుమతుల ప్రదానోత్సవం జరిగింది. ఈ కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ, రాష్ట్రంలో క్రీడా విశ్వవిద్యాలయానికి తనవంతు కృషి చేస్తానన్నారు. తన నియోజకవర్గపరిధిలో క్రీడలకు ప్రాధాన్యత ఇవ్వాలనే ఉద్దేశంతో కృషి చేస్తున్నామన్నారు. అనంతరం క్రీడల పోటీల విజేతలకు ఆయన బహుమతులను అందజేశారు.




**విజేతలు వీరే:** సర్వేపల్లి గ్రిగ్ మెమోరియల్స్ టోర్నీలో అక్షర విద్యాలయం (వెంకటాచలం) ఓవరాల్ ఛాంపియన్‌గా నిలచి అందరి కరతాళధ్వనులందుకుంది. అదేవిధంగా, జూనియర్ బాలికల విభాగంలో వ్యక్తిగత స్పోర్ట్స్ ఛాంపియన్‌గా ఈదూరు జడ్పీహైస్కూల్‌కు చెందిన స్రవంతి, సీనియర్ బాలికల విభాగంలో వ్యక్తిగత స్పోర్ట్స్ ఛాంపియన్‌గా శ్రావణి, సాయిలక్ష్మి (అక్షర విద్యాలయం-వెంకటాచలం) అందరి ప్రశంసలూ అందుకున్నారు. సీనియర్ బాలికల విభాగంలో టీమ్ ఛాంపియన్ షిప్‌ను అక్షర విద్యాలయం (వెంకటాచలం) సాధించింది. గేమ్స్, స్పోర్ట్స్ విభాగంలో ఓవరాల్ ఛాంపియన్‌షిప్‌ను కూడా అక్షర విద్యాలయం (వెంకటాచలం) సాధించగా, సీనియర్ బాలికల విభాగంలో (గేమ్స్) చెముడుగుంట జడ్పీ హైస్కూల్ ఛాంపియన్ షిప్‌ను సాధించింది. సీనియర్ బాలుర విభాగంలో (గేమ్స్) ముత్తుకూరు జడ్పీ హైస్కూల్ ఛాంపియన్‌షిప్ సాధించింది. స్పోర్ట్స్ టీమ్ ఛాంపియన్‌షిప్‌ను అక్షర విద్యాలయం (వెంకటాచలం) సాధించగా, వ్యక్తిగత స్పోర్ట్స్ ఛాంపియన్‌షిప్‌ను ఆనంద్, శబరీష్ (ఈదూరు జడ్పీహెచ్‌ఎస్, అక్షర విద్యాలయం) సాధించారు. విజేతలందరికీ కాకాణి గోవర్ధన్‌రెడ్డి చేతుల మీదుగా బహుమతులను ప్రదానం చేశారు. ఈ కార్యక్రమంలో వెంకటాచలం జడ్పీటిసి సభ్యుడు వెంకటశేషయ్య, జిల్లా వ్యాయామ విద్య ఉపాధ్యాయ సంఘం అధ్యక్షుడు కృష్ణారెడ్డి, వెంకటాచలం ఎంపిపి అరుణ, ముత్తుకూరు జడ్పీటిసి సభ్యుడు నెల్లూరు శివప్రసాద్, ప్రధానోపాధ్యాయురాలు అరుణ, విక్టర్ తదితరులు పాల్గొన్నారు.


అధునాతన గృహోపకరణాలకు చిరునామా
అమ్మ ఫర్నిచర్ మాల్
మినీబైపాస్‌రోడ్, నెల్లూరు.
Latest & New Models
ప్రతి కొనుగోలు పై డిస్కౌంట్ కలదు



# ఐక్యతతోనే ఆర్యవైశ్యుల అభివృద్ధి

## -------------------- రాష్ట్ర మంత్రి శిద్ధా రాఘవరావు

ఐక్యతతోనే ఆర్యవైశ్యులు అభివృద్ధి చెందుతారని రాష్ట్రమంత్రి శిద్ధా రాఘవరావు పేర్కొన్నారు. నెల్లూరులోని హోటల్ యష్‌పార్క్‌లో ఆదివారం రాత్రి మంత్రికి ఆర్యవైశ్య వాణిజ్యసంఘాల ఆధ్వర్యంలో సత్కారం జరిగింది. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ శాసనసభలో ఆర్యవైశ్యుల ప్రతినిధిగా అన్ని రంగాల్లో సంఘీయుల అభ్యున్నతికి తన వంతు తోడ్పాటు అందిస్తానన్నారు. దేశ రాజకీయాలను శాసించిన మహాత్మాగాంధీ, తెలుగు రాష్ట్రాన్ని సాధించిన పొట్టి శ్రీరాములు, ఆర్యవైశ్య ప్రముఖులు రోశయ్య వంటి వారి స్ఫూర్తితో ఆర్యవైశ్యులు రాజకీయాల్లో పట్టు సాధించాలన్నారు. సముద్రతీర ప్రాంతాలను కలుపుతూ విశాఖ నుంచి చెన్నై వరకు 6లైన్ల జాతీయ రహదారి నిర్మాణ ప్రతిపాదనలు సిద్ధం చేస్తున్నామన్నారు. రాష్ట్ర రాజధాని నిర్మాణంతో పాటు 13జిల్లాలను సమాన ప్రాతిపదికన అభివృద్ధి చేయనున్నామన్నారు. ఐరన్, హార్డ్‌వేర్ పెయింట్స్ వ్యాపారుల సంఘ అధ్యక్షుడు కోట గురుబ్రహ్మం అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో మంత్రి సతీమణి లక్ష్మీ పద్మావతి, రాష్ట్ర ఆర్యవైశ్య మహాసభ అధ్యక్షుడు దేవకి వెంకటేశ్వర్లు, ప్రపంచ ఆర్యవైశ్య మహాసభ అధ్యక్షుడు తంగుటూరి రామకృష్ణ, ఆకుల వెంకటేశ్వర్లు, జిల్లాకుచెందిన ప్రముఖ ఆర్యవైశ్య నాయకులు పాల్గొన్నారు. తొలుత మంత్రి సతీసమేతంగా నెల్లూరు దర్గామిట్టలోని శ్రీ రాజరాజేశ్వరి అమ్మవారి దేవస్థానంను సందర్శించి అమ్మవారికి విశేషపూజలు నిర్వహించారు. అనంతరం ఆత్మకూరు బస్టాండు వద్దనున్న పొట్టి శ్రీరాములు విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో డిప్యూటిమేయర్ ముక్కాల ద్వారకానాథ్, ఆర్యవైశ్య నాయకులు, అధికారులు పాల్గొన్నారు.



# దీక్షకు అనుమతివ్వాలి

## - ఎమ్మెల్యే గౌతంరెడ్డి



రాష్ట్రానికి ప్రత్యేకహోదా కల్పించాలని కోరుతూ తమ పార్టీ అధినేత వైఎస్ జగన్ దీక్ష చేయాలని ప్రయత్నిస్తే, అందుకు ప్రభుత్వం అనుమతించకపోవడం అన్యాయమని, జగన్ దీక్షకు ప్రభుత్వం అనుమతివ్వాలని ఎమ్మెల్యే మేకపాటి గౌతమ్‌రెడ్డి అన్నారు. గత నెల 26న ఆయన సంగంలో విలేకరులతో మాట్లాడుతూ, భావ ప్రకటనా స్వేచ్ఛను అడ్డుకోవడం భావ్యం కాదని పేర్కొన్నారు. సంగం గ్రామ పంచాయతీ సర్పంచ్ కెవి కరుణాకరరెడ్డిని పరామర్శించేందుకు గౌతమ్‌రెడ్డి ఇక్కడకు విచ్చేశారు.

ఈ సందర్భంగా ఆయన వెంట వైఎస్సార్సీపి నాయకులు కె. రఘునాధరెడ్డి, కె.బాల కృష్ణారెడ్డి, కె. మధుసూదన్‌యాదవ్, డి.మధుసూదన్‌రెడ్డి, కె.కృష్ణారెడ్డి తదితరులున్నారు.

# జనాభా గణనకు 'ఆధార్'

జిల్లాలో జనాభా గణనను సమర్థంగా పూర్తి చేయాలని, జనాభా నమోదులో ప్రతి ఒక్కరి ఆధార్ సంఖ్యను పొందుపరచాలని జనాభా గణన స్పెషల్ చీఫ్ సెక్రటరీ లింగరాజు పాణిగ్రాహి అధికారులకు సూచించారు. గత నెల 26న ఆయన హైదరాబాద్ నుంచి వీడియో కాన్ఫరెన్స్ ద్వారా ఇక్కడి రెవెన్యూ అధికారులతో సమీక్షించి తగు సూచనలు చేశారు. ఈ కార్యక్రమంలో డిఆర్‌ఓ ఎం.సుదర్శన్‌రెడ్డి, ప్లానింగ్ డిప్యూటి డైరెక్టర్ ఎం.వెంకయ్య తదితరులు పాల్గొన్నారు.

# జగన్ రా(మో)జీ భేటి..!

(మొదటి పేజీ తరువాయి)

ఫిలింసిటిని సందర్శించి రామోజీరావుని ఆకాశానికెత్తేశాడు. ఇలాంటి కట్టడం హైదరాబాద్‌లో వుండడం తెలంగాణ రాష్ట్రం చేసుకున్న అదృష్టంగా అభివర్ణించి రామోజీకి జేజేలు కొట్టాడు.

తన ప్రస్తానాన్ని విశాఖపట్నంలో మొదలుపెట్టినా తన సామ్రాజ్యాన్ని మాత్రం హైదరాబాద్‌లో విస్తరింపజేసి భారతదేశంలోనే అతిపెద్ద స్టూడియోగా రామోజీ ఫిలింసిటీని తీర్చిదిద్దాడు రామోజీరావు. ఈనాడు, ఈటీవీ కార్యాలయాలతో పాటు తన నివాసాన్ని కూడా అక్కడికే మార్చుకుని తనదైన జీవనశైలిని గడుపుతున్నాడాయన.

మొన్న(గత యేడాది) జరిగిన ఎన్నికల్లో ఎట్టైనా వై.యస్.జగన్‌ని గెలవనివ్వకూడదన్న బలమైన నిర్ణయంతో తన మీడియా పవర్‌తో పాటు మాస్టర్ మైండ్‌ని కూడా వాడి బీజేపీ తెలుగుదేశాలను జత చేసి వారికి తోడుగా పవన్ కల్యాణ్ని అంటగట్టి తాను అనుకున్నది సాధించాడాయన.

అయితే, ఇప్పుడు వున్నట్లుండి సీను మారింది. రామోజీ కలలుగన్న పాలన కుంటుపడింది. ఆంధ్ర రాష్ట్రంలో తెలుగు తమ్ముళ్ళు నీరసపడి పోయారు. తాము వూహించిన పరిపాలన కనపడడం లేదు. లోకేష్ బాబు నాయకత్వంలో లోకమంతా చీకటిమయమైపోయింది. చంద్రబాబులో పాత హుషారు లేదు. తమ రాజ్యం వస్తే తామే రాజులమనుకున్నవారంతా జీరోలయిపోయారు. ఇప్పుడు రాష్ట్రంలో పాలనే లేదన్న వార్త అమెరికా దాకా పాకిపోయింది.

అటువైపు తెలంగాణలో చూస్తే టిఆర్‌ఎస్ బలపడుతోంది. ఇక్కడ ఆంధ్రాని సింగపూర్, జపాన్ చేసేస్తానని బాబు బీరాలు పలుకుతుంటే అక్కడ కేసీఆర్ ఏమీ మాట్లాడకుండానే అన్నీ చేసుకుపోతున్నాడు. పరిశ్రమలను స్వాగతిస్తున్నాడు, హైదరాబాద్ నగరాన్ని విస్తరించే స్తున్నాడు. అంతర్జాతీయంగా పలు దేశాలను ఆకర్షిస్తున్నాడు.

బాబు బలహీనతతో బలపడుతున్న జగన్ ఓ వైపు... తన సొంత తెలివితో దూసుకుపోతున్న కేసిఆర్ మరో వైపు, ఇప్పుడు కింగ్‌మేకర్‌ని ఆకట్టుకున్న జంట ఇదే. ఓటుకి నోటు దెబ్బతో బాబుని ఇరకాటంలో పెట్టిన కేసీఆర్ మొదట్నుండీ జగన్‌తో దోస్తీ చేస్తున్నాడు. జగన్, కేసీఆర్ ఇద్దరూ ఒక్కటైతే బాబు భవిష్యత్ గందరగోళమే. కేసీఆర్‌తో గొడవ పెట్టుకోవడం కూడా రామోజీకి ఇష్టం లేదు. ఈ విషయాలన్నీ దృష్టిలో పెట్టుకునే ఈ పెద్దాయన జగన్‌తో రాజీకి సిద్ధపడ్డట్లు తెలుస్తోంది.

మరోవైపు కేంద్రంలో వున్న బీజేపీతో కూడా రామోజీకి మంచి లావాదేవీలే ఉన్నాయి. మోడీ ప్రమాణస్వీకార మహోత్సవంలో చంద్రబాబు రెండవ వరుసలో వుంటే రామోజీ ముందు వరుసలో కూర్చున్నాడంటే ఆయన పలుకుబడి కేంద్రంలో ఏ స్థాయిలో వుందో మనం వూహించుకోవచ్చు.

బీజేపీ జాతీయ అధ్యక్షుడు అమిత్‌షాతో పాటు అద్వానీల ద్వారా మోడీ ఆశీస్సులు అందుకున్న జగన్ ముందున్న కర్తవ్యం కూడా రాజీ ఫార్ములానే. అటు బీజేపీతో ఇటు కేసీఆర్‌తో చేతులు కలిపితే భవిష్యత్‌లో చంద్రబాబు అడ్రస్ గల్లంతయ్యే పరిస్థితే వుంది. షర్మిల ఓదార్పుయాత్రలు చేస్తున్నా ఎక్కడా వ్యతిరేకత రానీయకుండా కేసీఆర్ ఆశీస్సులు తీసుకున్న జగన్ ఇప్పుడు ఆంధ్రాలో చంద్రబాబుతో ఢీకొట్టడానికి కేంద్రం డైరెక్షన్ ప్రకారం రామోజీని కలిసాడన్నది ఎక్కడ చూసినా వినపడుతున్న వార్త.

త్వరలో టివి9 రవిప్రకాష్‌తో కూడా మా జగన్ కలుస్తాడు అని తమ్మినేని సీతారాం పేర్కొనడం, 30వ తేదీ బుధవారం భూమన కరుణాకర్‌రెడ్డి హైదరాబాద్‌లోని టివి9 కార్యాలయానికి వెళ్ళి గంటకుపైగా రవిప్రకాష్‌తో భేటీ కావడం... గమనిస్తే బయట వినిపించే అనేక వూహాగానాలకు బలం చేకూరుతోంది.

ఇటీవల రామోజీకి చంద్రబాబుతో వచ్చిన మనస్పర్థల నేపథ్యం, చంద్రబాబు సొంత గూటిలోనే ఆయన పోకడని తీవ్రంగా వ్యతిరేకిస్తున్న కొంతమంది మంత్రులు, ఎమ్మెల్యేల వైఖరి దగ్గరగా గమనిస్తున్న బీజేపీ రాబోయే రోజుల్లో ఆయనకు కటీఫ్ చెప్పేసి ముఖ్యమంత్రి సీటుపై తాము కర్చీఫ్ వేసే ఆలోచనలో వున్నట్లు కూడా రాజకీయ వర్గాలు గుసగుసలాడుకుంటున్నాయి.

మొత్తంమీద జరిగిన సంఘటనను గమనించి, జరగబోయే విషయాలను వూహిస్తే రామోజీ, కేసీఆర్‌లతో పాటు పవన్ కల్యాణ్‌ని కూడా జగన్ కలుస్తాడేమోననిపిస్తోంది. గతయేడాది ఎన్నికల్లో తెలుగుదేశంతో చేయి కలిపిన బీజేపీ తాము జగన్‌ని దుమ్మెత్తి పోయడమే కాకుండా పవన్ కల్యాణ్ చేత కూడా భయంకరంగా తిట్టించాయి. ఇప్పుడు రాజకీయ అవసరాల కోసం వాళ్లల్లో వాళ్లు సర్దుకుని భాయీభాయీ అంటూ భుజాలపై చేతులు వేసుకోబోతున్నారని అర్ధమౌతోంది. వీళ్ళని నమ్ముకుని ఎవరైనా చొక్కాలు చించుకుంటే పిచ్చి వాళ్ల క్రింద జమకట్టి విశాఖ మెంటల్ ఆసుపత్రికో లేక యర్రగడ్డ పిచ్చాసుపత్రికో పంపించే ప్రమాదముంది. ప్రజాస్వామ్యమా వర్ధిల్లు.

# నెల్లూరులో తొలి ఐటి సంస్థ ప్రారంభం



నెల్లూరు మాగుంట లేఅవుట్ మినీబైపాస్‌రోడ్డులో తొలిసారిగా అద్వైత్ అల్గా రిథమ్ ఇన్ఫర్మేషన్ టెక్నాలజీ (ఐటి) సర్వీసుల సంస్థ బుధవారం ప్రారంభమైంది. నెల్లూరు నగర ఎమ్మెల్యే అనిల్‌కుమార్ యాదవ్, నగర మేయర్ అబ్దుల్ అజీజ్, మాజీఎమ్మెల్యే ఆనం వివేకానందరెడ్డి ముఖ్య అతిథులుగా పాల్గొని ఈ ఐటి సంస్థను ప్రారంభించి, జ్యోతిప్రకాశనం గావించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే అనిల్ మాట్లాడుతూ, నెల్లూరులో ఐటి సంస్థను ప్రారంభించడం సంతోషదాయకమన్నారు. రాబోయే పదేళ్ళలో నెల్లూరు ఐటి హబ్‌గా మారుతుందని ఆశాభావం వ్యక్తం చేశారు. మేయర్ అబ్దుల్ అజీజ్ మాట్లాడుతూ, నెల్లూరు నుంచి వేలాదిమంది ప్రపంచదేశాల్లో ఐటి సంస్థల్లో స్థిరపడిన వారున్నారని, నెల్లూరు ఆణిముత్యం సుజిత్‌కుమార్ అద్వైత్ అల్గా రిథమ్ ఐటి సంస్థను స్థాపించి స్థానికులకు ఈ ఏడాది 50 మందికి, వచ్చే ఏడాదికి నూరు మందికి ఉద్యోగావకాశాలు కల్పిస్తామని ప్రకటించడం అభినందనీయమని అన్నారు. మాజీ ఎమ్మెల్యే ఆనం వివేకానందరెడ్డి మాట్లాడుతూ, ఈ సంస్థను చూసి మరిన్ని ఐటి కంపెనీలు నెల్లూరులో ఏర్పాటుచేసే అవకాశం ఎంతైనా వుందన్నారు.

ఈ ఐటి సంస్థ ఛైర్మెన్ అళహరి సుజిత్‌కుమార్ మాట్లాడుతూ ఈ సంస్థ గత రెండు సంవత్సరాల్లో 250 మందికి పైగా సాఫ్ట్‌వేర్ ఇంజనీర్లకు అమెరికాలో ఉద్యోగావకాశాలు కల్పించిందన్నారు. ఈ జిల్లాలో జన్మించినందుకు పుట్టినగడ్డపై అభిమానంతో ఇక్కడ ఐటి కంపెనీ స్థాపించి స్థానికులకు ఉద్యోగావకాశాలు కల్పించాలనే ఉద్దేశంతో ఈ సంస్థను స్థాపించినట్లు తెలిపారు. ఈ సందర్భంగా ముఖ్య అతిథులను సంస్థ తరఫున శాలువాలతో సత్కరించారు ఈ కార్యక్రమంలో డిప్యూటి మేయర్ ముక్కాల ద్వారకానాథ్, కార్పొరేటర్లు రాజేష్, మల్లికార్జునయాదవ్, పిసిసి అధికారప్రతినిధి నందిమండలం గోపాల్‌రాజుతో పాటు సంస్థ ప్రతినిధులు పాల్గొన్నారు.

# ఆదర్శనీయులు మీరు



హరికథను ఆరాధించిన సాంబమూర్తి పండితులు
పావన జీవన గమనం సాగించిన సచ్చరిత్రులు
'శ్రీపతి పండితారాధ్యుల' వంశానికి వన్నెలద్దినారు
ఎందరికో గురువులుగా ఆరాధనీయులయ్యారు!

నియమబద్ధ జీవితానికి నిలువుటద్దమయ్యారు
భక్తిభావతత్పరతతో సుజ్ఞాన గానమూర్తులయ్యారు
సాధారణవ్యక్తిగానే..అసాధారణ స్ఫూర్తినందించారు
నిరాడంబరతనే మీరు ఆభరణంగా ధరించారు!

ఉన్నంతలో సంతృప్తిని పొందగల సా'మాన్యులు'
సంగీతపు గీతానికి అందించారు దివ్య చరణాలు
ఎంత మధనం జరిగిందో అందుకున్నారు అమృతం
త్యాగరాజ స్మరణోత్సవాలకు అయ్యారు అంకితం!

గంభీర గాత్రంతో జనాన్ని మంత్రముగ్ధులను చేశారు
చతురోక్తుల మేళవింపుతో మీ ముద్రను వేశారు
మీ పూజాఫలమే..బాలూ కంఠాన చేరింది
మీ అకళంక తత్వబలమే వారసత్వంగా మారింది!

మిమ్మల్ని 'కన్నవారు'..మీతో వున్నవారు ధన్యులు
మీ విగ్రహాన్ని ఆవిష్కరిస్తున్నవారూ ధన్యులే
మీ భగవద్భక్తి, మీ సేవానిరతి అనన్యసామాన్యం
మీ జీవితం ఆదర్శప్రాయం..మీరే మాకు మార్గదర్శకం!..

– బొగ్గవరపు రాధాకృష్ణమూర్తి, నెల్లూరు














# నెల్లూరుకు 'అణు'ముప్పే



కేంద్ర ప్రభుత్వం... జాతీయ సంస్థలను రాష్ట్రానికి మంజూరు చేస్తే రాష్ట్ర ప్రభుత్వం వాటిలో ఒక్కదాన్ని కూడా నెల్లూరుకు కేటాయించలేదు. రాష్ట్ర విభజన జరిగింది. ఎన్నికల్లో తెలుగుదేశం అధికారంలోకి వచ్చింది. ఒక్కటంటే ఒక్క ప్రాజెక్ట్‌ను కూడా ఈ రాష్ట్ర ప్రభుత్వం నెల్లూరుకు ఇవ్వలేదు. అభివృద్ధికి సంబంధించిన అన్ని ప్రాజెక్ట్‌లు కూడా గుంటూరు అవతలి వైపు జిల్లాలకే పరిమితమవుతున్నాయి. అభివృద్ధి నివారణ, వినాశన ప్రాజెక్ట్‌ల కోసం మాత్రం కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు రెండూ నెల్లూరు వైపే చూస్తున్నాయి.

ఇప్పటికే జిల్లాలోని తీరప్రాంతంలో కుప్పలు తెప్పలుగా థర్మల్ విద్యుత్ కేంద్రాలు వచ్చాయి. ఇంకా వస్తున్నాయి కూడా! రోజుకు వందల టన్నుల బూడిదను ఈ జిల్లా తీరప్రాంత ప్రజలకు కానుకగా ఇస్తున్నారు.

ఇది చాలదన్నట్లు ఇప్పుడు నెల్లూరు–ప్రకాశం జిల్లాల మధ్య తీరప్రాంతంలో అణువిద్యుత్ కేంద్రం ఏర్పాటుకు సన్నాహాలు జరుగుతున్నాయి. ఏడాది క్రితమే ఈ ప్రతిపాదన వచ్చింది. ఆచరణ దిశగా ఇప్పుడే అడుగులు పడుతున్నట్లు తెలుస్తోంది. అణువిద్యుత్ ప్రాజెక్ట్ అంటే ముందుగా గుర్తొచ్చేది ఆమధ్య జపాన్‌లో సంభవించిన సునామీ. దీని ధాటికి అక్కడి అణు విద్యుత్ కేంద్రంలో ప్రమాదం ఏర్పడింది. అయితే ఈ ప్రాజెక్ట్ అత్యంత అధునాతన సాంకేతిక పరిజ్ఞానంతో కట్టినది కావడం, జపాన్ ప్రభుత్వం వెంటనే అప్రమత్తమై ప్రమాదాన్ని నివారించడంతో పెద్దఎత్తున జరగాల్సిన ప్రాణ నష్టం కొద్దితో పోయింది. అలాగే తమిళనాడులోని కూడంకుళం వద్ద అణు విద్యుత్ కేంద్రాన్ని మంజూరు చేస్తే స్థానికులు చాలా రోజుల పాటు దీనికి నిరసనగా ఆందోళనలు చేయడం జరిగింది. అలాగే మన రాష్ట్రంలో శ్రీకాకుళం జిల్లా కొవ్వాడ వద్ద మంజూరు చేసిన అణువిద్యుత్ ప్రాజెక్ట్‌కు వ్యతిరేకంగా సైతం ప్రజలు పెద్దఎత్తున ఉద్యమించారు.


ఇప్పుడు నెల్లూరు–ప్రకాశం జిల్లాల వంతు వచ్చింది. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అభివృద్ధి పనుల విషయంలో గుంటూరు, కృష్ణ, ఉభయగోదావరి, విశాఖ జిల్లాల మీద పెద్దఎత్తున ప్రేమ చూపిస్తున్నాయి. మరి అదే ప్రేమను అణుప్రాజెక్ట్ విషయంలో కూడా చూపిస్తే పోయేది. ఈ రెండు జిల్లాలకు అభివృద్ధి లేకపోయినా 'అణు' ప్రమాదం పట్టుకోబోతోంది. ఇక ఇక్కడా ఆందోళనలు తప్పవేమో!

# పొలిట్‌బ్యూరోలో మళ్ళీ సోమిరెడ్డికి స్థానం



తెలుగుదేశం పార్టీ పొలిట్‌బ్యూరో సభ్యుడిగా శాసనమండలి సభ్యులు, మాజీమంత్రి సోమిరెడ్డి చంద్రమోహన్‌రెడ్డికి మళ్ళీ స్థానం దక్కింది. పొలిట్‌బ్యూరో సభ్యుడిగా సోమిరెడ్డి తన పనితీరును చూపించి అందరి మెప్పు పొందారు. ఈ ప్రతిభా పాటవాలు మెచ్చే చంద్రబాబు ఆయనకు మళ్ళీ స్థానం కల్పించారు. ఇక రాష్ట్ర కమిటీలో రాష్ట్ర కార్యదర్శిగా చేవూరు విజయమోహన్‌రెడ్డి, కార్యనిర్వాహక సభ్యులుగా దేశాయిశెట్టి హనుమంతురావులకు మాత్రమే పదవులు దక్కాయి. జిల్లాలో మిగతా ఆశాజీవులకు మొండిచేయే మిగిలింది!




Edited, Published, Printed & Owned by **THUNGA SIVAPRABHATH REDDY**, Plot no:1&2, Main Road, Magunta Layout, NELLORE-524003. Printed & Published at **Roopa Graphics**, Plot no:1&2, Main Road, Magunta Layout, NELLORE-524003. Ph:2323485. Editor-**THUNGA SIVAPRABHATH REDDY,** Executive Editor-**G.SREENIVASULU REDDY**. e-mail: roopagroup@yahoo.com